జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ శుక్రవారం 26 జూన్ 2026 సంపుటి : 01 సంచిక :162 పేజీలు : 12 వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రభుత్వ సెలవుదినం : రాములకృష్ణ ద్వాదశి, మొహరం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తుంగభద్ర నది మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి



- కర్ణాటక హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభం
- కొత్త గేట్లు ప్రారంభించిన కర్ణాటక, ఏపీ, తెలంగాణ సీఎంలు
- నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల అమరిక

**అమరావతి**

బహుళార్థక సాధక ప్రాజెక్టు అయిన తుంగభద్ర పునరుజ్జీవం సంతరించుకుంది. కొత్తగా ఏర్పాటు చేసిన జలాశయం గేట్లను కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం హోస్పేటలో జరిగిన ఈ కార్యక్రమం సందడి వాతావరణంలో సాగింది. అంతకుముందు ముగ్గురు సీఎంలతో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్



## యువతకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలి

- ధర్మేంద్ర ప్రధాన్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర ప్రభుత్వ తీరుపై రాహుల్ గాంధీ మండిపాటు
- ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి బదులుగా విమర్శిస్తోందని ఆరోపణ
- విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎప్పటికీ గళం విప్పుతూనే ఉంటానన్న ప్రతిపక్షనేత



## అంతర్జాతీయ విమానాల్లో ‘హబ్ అండ్ స్పోక్’ మోడల్

- ప్రపంచ అవకాశాలకు భారత్ మరింత చేరువ : మోదీ
- వారణాసి నుంచి తొలి ‘హబ్ అండ్ స్పోక్’ విమాన సేవలకు శ్రీకారం
- ఆరు వారాల్లో మరో ఆరు నగరాలకు సేవల విస్తరణ
- వాణిజ్యం, పర్యాటకం, పెట్టుబడులకు కొత్త అవకాశాలు వస్తాయన్న ప్రధాని



## యువతను మాదకద్రవ్యాల నుంచి రక్షించాలి

- హోం మంత్రి వంగలపూడి అనిత
- మాదకద్రవ్యాల వ్యసనం కేవలం సామాజిక సమస్య మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పు
- ఇది యువతలోని ప్రతిభ, ఆరోగ్యం మరియు ఆశయాలను నాశనం చేస్తుంది

**అమరావతి**

యువతను మాదకద్రవ్యాల వ్యసనం అనే ప్రమాదం నుండి రక్షించాల్సిన అత్యవసర అవసరం ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం కేవలం సామాజిక సమస్య మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పని, ఇది యువతలోని ప్రతిభ, ఆరోగ్యం మరియు ఆశయాలను నాశనం చేస్తుందని అన్నారు. విఐటి--ఏపీ విశ్వవిద్యాలయంలో ఈగల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ - మిగతా3లో

## పాస్‌పోర్ట్‌ను ఎప్పుడూ పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేదు

- వివాదం వేళ కేంద్రం క్లారిటీ
- పాస్‌పోర్ట్ ఒక ప్రయాణ పత్రం మాత్రమేనని, దాన్ని పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేమన్న ఎంఈఏ అధికారి
- ఈ వ్యాఖ్యలపై భగ్గుమన్న విపక్ష నేతలు.. తాజాగా వివరణ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం




## రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళుతోంది



- డ్వాక్రా సంఘాలకు వడ్డీ రాయితీపై కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్న జగన్
- వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మండిపాటు
- 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి -3.22 శాతంగా నమోదైందని విమర్శ

**అమరావతి**

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన కీలక హామీలను చంద్రబాబు సర్కార్ పూర్తిగా విస్మరించిందని, వడ్డీ రాయితీ పథకాన్ని నిలిపివేసి మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తోందంటూ ఎక్స్ వేదికగా ఆయన సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. ఏపీలో పన్ను ఆదాయ వృద్ధి పడిపోయిందని, రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళ్తోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని - మిగతా3లో



## చైనా లక్ష్యంగా భారత్ కొత్త వ్యూహం

- దూరం నుంచే దెబ్బ
- చైనాను దృష్టిలో పెట్టుకుని రక్షణ వ్యూహాలు రూపొందిస్తున్న భారత్
- దీర్ఘశ్రేణి క్షిపణుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- భారత్ వద్ద 24 అగ్ని-5 క్షిపణులు ఉన్నట్లు SIPRI అంచనా
- అగ్ని-5 పరిధి సుమారు 5,000 కిలోమీటర్లు
- దేశీయ రక్షణ ఉత్పత్తి రూ.1.78 లక్షల కోట్లకు పెరుగుదల
- డ్రోన్లు, సైబర్ యుద్ధ సామర్థ్యాలపై

## వెనిజులాలో భూకంప విలయం..

- 164 మంది మృతి.. 971 మందికి పైగా గాయాలు
- 7.2, 7.5 తీవ్రతలతో వరుస ప్రకంపనలు
- లా గ్వైరా ప్రాంతంలో భారీ విధ్వంసం
- అనేక భవనాలు కూలిపోవడంతో సహాయక చర్యలు
- ప్రధాన విమానాశ్రయం, మెట్రో సేవలకు అంతరాయం
- పలు దేశాల నుంచి సహాయక బృందాల రాక



## ఏపీ పర్యాటక రంగానికి మహర్దశ

- అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా పక్కా ప్రణాళికలు
- స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో సర్కారు అడుగులు
- మంత్రి కందుల దుర్గేశ్‌ను కలిసిన ఏపీ ఛాంబర్స్ ప్రతినిధి బృందం
- పర్యాటక రంగం బలోపేతానికి పలు కీలక సూచనలు



**అమరావతి**

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించనుంది. ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ - మిగతా3లో



## రష్యాకు భారత పెట్రోల్..

- ఉక్రెయిన్ దాడుల ప్రభావం!
- ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో దెబ్బతిన్న రష్యా రిఫైనరీలు
- భారత్ నుంచి పెట్రోల్ దిగుమతులకు రష్యా ప్రణాళిక
- దిగుమతి కంపెనీలకు సబ్సిడీల ప్రతిపాదన
- జూన్ 2026లో భారత్ రష్యా చమురు కొనుగోలు రికార్డు స్థాయికి
- రష్యాలో రోజుకు 25 వేల టన్నుల పెట్రోల్ కొరత
- ఇంధన ధరలు భారీగా పెరుగుతున్న పరిస్థితి

# యువతకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలి

కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా పదేపదే ప్రశ్నాపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని, విద్యా వ్యవస్థలోని లోపాల కారణంగా కోట్లాది మంది యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. తమ హక్కులు, నిష్పక్షపాత పరీక్షలు కోసం గళం విప్పుతున్న విద్యార్థులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని మండిపడ్డారు. అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి, బదులుగా వారినే విమర్శిస్తోందని అన్నారు. సురక్షితమైన భవిష్యత్తు కోసం నిరసనలు తెలుపుతున్న విద్యార్థులను విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఉగ్రవాదులు'గా ముద్ర వేసే స్థాయికి వెళ్లడం బాధాకరమన్నారు. అయితే, తమ భవిష్యత్తు కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు చేసినందుకుగానూ, దేశ యువతకు వెంటనే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గురువారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. "ఎవరి వైఫల్యాల వల్ల ఇన్ని పేపర్ లీక్‌లు జరిగాయో, ఎవరి హయాంలో 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారో, లక్షలాది మంది యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందో ఆలోచించండి. అలాంటి వారే ఇప్పుడు బాధిత విద్యార్థులను, వారి తరఫున మాట్లాడుతున్న వారిని 'ఉగ్రవాదులు' అని ముద్ర వేస్తున్నారు. విద్యార్థులను అవమానించినందుకు గానూ దేశంలోని కోట్లాది మంది యువతకు వెంటనే క్షమాపణ చెప్పాలి. అలాగే, విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. నన్ను ఎంత విమర్శించినా నేను పట్టించుకోను. కానీ ప్రతి విద్యార్థికి అందుబాటు ధరలో నాణ్యమైన విద్య, నిష్పక్షపాత పరీక్షలు అందే వరకు నా పోరాటం కొనసాగుతుంది."




**'ప్రశ్నించిన వారు దేశద్రోహులు'**

అయితే, ఇలా జరగడం ఇదేమీ మొదటి సారి కాదని రాహుల్? గాంధీ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను, గతంలో 'పరాన్నజీవులు'గా పిలిచారని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని 'దేశద్రోహులు'గా ముద్రవేశారని పేర్కొన్నారు. ఇప్పుడు యువతను కూడా అదే విధంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై ముద్రలు వేయడమే బీజేపీ ప్రభుత్వానికి అలవాటేనని ఆరోపించారు. అలాగే విద్యా వ్యవస్థ ప్రస్తుతం దోపిడీ దందాగా మారిందని ఆయన ఆరోపించారు.

**స్పందించిన సీజేపీ**

ఇదిలా ఉండగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కూడా తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల ఆందోళనలకు సంబంధించి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్' వేదికగా పంచుకున్న ఆయన, విద్యార్థుల సమస్యలను ప్రస్తావిస్తున్న వారిపై ఇలాంటి ఆరోపణలు చేయడం బాధ్యతాయుతమైన వైఖరి కాదని విమర్శించారు. "బలవన్మరణాలకు పాల్పడిన విద్యార్థులకు న్యాయం చేయాలని మేం డిమాండ్ చేస్తున్నాం. అలాంటి సమయంలో సీజేపీని 'ఉగ్రవాదుల బి-టీమ్'గా అభివర్ణిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనలకు మద్దతు ఇస్తున్న వారిని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు. విద్యార్థుల సమస్యలను వినాల్సిన విద్యాశాఖ మంత్రి, వారిపై విమర్శలు చేయడం బాధాకరం." కాగా, తన రాజీనామాను కోరుతూ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనలను 'విద్రోహ శక్తుల బి-టీమ్'గా ధర్మేంద్ర ప్రధాన్? అభివర్ణించారు. అనంతరం, ఈ వివాదం తలెత్తింది. "ప్రజాస్వామ్యంలో తిరస్కరణకు గురైన వారు మారువేషంలో వచ్చి ఇప్పుడు వ్యవస్థపై పగబట్టారు. దేశాన్ని విభజించాలనుకునే వారి కోసం వీరు నినాదాలు చేస్తున్నారు" అని ధర్మేంద్ర వ్యాఖ్యానించారు.

# అంతర్జాతీయ విమానాల్లో 'హబ్ అండ్ స్పోక్' మోడల్

దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రారంభించిన 'హబ్ అండ్ స్పోక్' మోడల్ సేవలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ మోడల్ కింద తొలి విమాన సేవలను గురువారం ఉత్తర్?ప్రదేశ్?లోని వారణాసి నుంచి ప్రారంభించారు. వచ్చే ఆరు వారాల్లో మరో ఆరు భారతీయ నగరాలకు విమాన సేవలను విస్తరించనున్నట్లు ప్రకటించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, 'హబ్ అండ్ స్పోక్' మోడల్ దేశంలోని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు మరింత చేరువ చేస్తుందని అన్నారు. ఈ విధానం వల్ల ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, చిన్న నగరాలకు కూడా ప్రపంచ స్థాయి అనుసంధానం లభిస్తుందని పేర్కొన్నారు.

**'విమానాశ్రయాలపై ఒత్తిడి తగ్గుతుంది'**

ఈ మోడల్ వల్ల ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ప్రధాని మోదీ చెప్పారు. విమానాల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, ప్రధాన విమానాశ్రయాలపై ఉన్న రద్దీ కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యంగా, దేశంలోని మరిన్ని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు దగ్గర చేస్తుందని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కొత్త మోడల్ కింద తొలి సేవలు ప్రారంభమైన వారణాసికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవన నగరాల్లో ఒకటైన వారణాసి భారతీయ నాగరికతకు ప్రతీక అని పేర్కొన్నారు. అభివృద్ధి, వారసత్వం రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగాలన్న తమ దృక్పథానికి వారణాసి ప్రతిబింబమని చెప్పారు. మెరుగైన విమాన అనుసంధానం



ద్వారా ఈ నగరం ప్రపంచంతో మరింత బలమైన సంబంధాలను ఏర్పరుచుకుంటూనే తన ప్రత్యేకతను కాపాడుకుంటుందని పేర్కొన్నారు.

**'ఈజీ కనెక్ట్' పేరుతో తొలి సేవలు**

ఎయిర్?ఇండియా 'ఈజీ కనెక్ట్' పేరుతో ఈ ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలి విమానం ఏఐ1111 ఉదయం 9.30 గంటలకు వారణాసి నుంచి బయలుదేరింది. ఈ విమానం ద్వారా దిల్లీకి చేరుకున్న ప్రయాణికులు అక్కడి నుంచి దుబాయ్, కొలంబో, జెడ్డా, రియాద్, ఫుకెట్ సహా తొమ్మిది అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణించే అవకాశం కల్పించారు. ఈ మోడల్ ద్వారా చిన్న నగరాల నుంచి వచ్చే ప్రయాణికులు ముందుగా దిల్లీ వంటి ప్రధాన హబ్ విమానాశ్రయాలకు చేరుకుని, అక్కడి నుంచి విదేశీ గమ్యస్థానాలకు సులభంగా వెళ్లగలుగుతారు.

**ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు**

'ఈజీ కనెక్ట్' మోడల్‌లో ప్రయాణికులు తమ ప్రయాణం ప్రారంభమైన నగరంలోనే బ్యాగేజీ (లగేజీ) చెక్-ఇన్, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలను పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో మధ్యలో హబ్ విమానాశ్రయాల్లో తిరిగి ఈ ప్రక్రియలను నిర్వహించాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుందని అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు.

**మరిన్ని నగరాలకు విస్తరణ**

రానున్న నెలల్లో అమృత్‌సర్, అహ్మదాబాద్, కొచ్చి, గోవా, హైదరాబాద్, చెన్నై నగరాలకు కూడా 'ఈజీ కనెక్ట్' సేవలను విస్తరించనున్నట్లు ఎయిర్?లైన్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్?బెల్ విల్సన్? తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రధాన హబ్ నగరాల వెలుపల ఉన్న ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రయాణం మరింత సులభం కానుంది. ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటి. ఈ నేపథ్యంలో చిన్న నగరాలను అంతర్జాతీయ గమ్యస్థానాలతో అనుసంధానం చేయడం ద్వారా దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**చిన్న నగరాల అభివృద్ధికి దోహదం**

పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా మాట్లాడుతూ, ఈ మోడల్ రెండో, మూడో శ్రేణి నగరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. మెరుగైన అంతర్జాతీయ అనుసంధానం వల్ల కొత్త పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. వాణిజ్యం, పర్యాటకం, విద్య, వైద్య రంగాలకు కూడా ఈ మోడల్ ఊతమిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పాస్‌పోర్ట్‌ను ఎప్పుడూ పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేదు

పాస్‌పోర్ట్‌ను ఎప్పుడూ పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. గత 12 ఏళ్లలో పాస్‌పోర్ట్‌ను ప్రూఫ్‌గా పరిగణించే ఏ నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. దేశ పౌరులు కాని వారికి పాస్‌పోర్ట్‌లు జారీ చేసే వెసులుబాటు పాస్‌పోర్ట్స్ చట్టం-1967లో ఉందని వెల్లడించింది. అలాగే పాస్‌పోర్ట్ కలిగి ఉండటం పౌరసత్వాన్ని నిర్ధరించదని 2013లో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పులు స్పష్టం చేశాయని తెలిపింది. ఈ మేరకు కేంద్ర సర్కార్ ప్రకటన విడుదల చేసింది. భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా ఒక ప్రయాణ పత్రం మాత్రమేనని, దానిని పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించరాదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సీనియర్ అధికారి ఒకరు బుధవారం వ్యాఖ్యానించారు. పత్రాలను విస్తృతంగా ధ్రువీకరించి, పరిశీలించిన తర్వాతే పాస్‌పోర్ట్ జారీ చేస్తారని, అయితే దాని ప్రాథమిక ఉద్దేశ్యం అంతర్జాతీయ ప్రయాణాన్ని సులభతరం చేయడం, విదేశాల్లో పాస్‌పోర్ట్ హోల్డర్ జాతీయతను నిర్ధరించడమని పేర్కొన్నారు. జూన్ 24న 14వ పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా ఎంఈఏ అధికారి ఈ మేరకు మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేమన్న విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటనపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ మండిపడ్డారు. అలాంటప్పుడు ఏ పత్రం పౌరసత్వానికి రుజువుగా నిలుస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. " భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ జూన్ 24న పాస్‌పోర్ట్ ఒక ప్రయాణ పత్రం మాత్రమే, పౌరసత్వానికి ప్రూఫ్ కాదని చెబుతోంది. అలాంటప్పుడు ఏ పత్రం పౌరసత్వానికి అసలైన ప్రూఫ్? బీఎల్ఓ నా పౌరసత్వాన్ని అనుమానించవచ్చు. నా ఓటును నాకు దూరం చేయవచ్చు. ఫలితంగా ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది" అని ఎక్స్‌లో కపిల్ సిబల్ పోస్ట్ పెట్టారు.

**న్యాయస్థానాలు ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పాయ్ : బీజేపీ నేత మాలవీయ**

మరోవైపు ఈ వివాదంపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందించారు. పాస్‌పోర్ట్‌ల విషయంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ కొత్త విధానాన్ని ప్రకటించలేదని స్పష్టం చేశారు. అంతకుముందు నుంచి ఉన్న చట్టపరమైన స్థితిని పునరుద్ఘాటించిందని పేర్కొన్నారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి నిర్ణయాత్మకమైన రుజువు కాదని భారతీయ న్యాయస్థానాలు పదేపదే తీర్పులిచ్చాయని, 2013 బాంబే హైకోర్టు తీర్పును పరిశీలించాలని కోరారు. దేశంలో జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల పౌరసత్వ రికార్డులు, పాఠశాల రికార్డులు, ఓటర్ల జాబితా వివరాలు, ప్రభుత్వ సేవా రికార్డులు, భూమి, నివాస రికార్డులు సహా అనేక రికార్డుల కలయిక ద్వారా పౌరసత్వం నిర్ధారణ అవుతుందన్నారు. "1967 పాస్‌పోర్ట్ చట్టం ప్రకారం నిర్దిష్ట పరిస్థితుల్లో పౌరుడు కాని వారికి కూడా పాస్‌పోర్ట్ జారీ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అందువల్ల పాస్‌పోర్ట్ కలిగి ఉండటాన్ని పౌరసత్వానికి నిర్ణయాత్మకమైన రుజువుగా పరిగణించలేమని చట్టంలో ఉంది. ఈ వ్యత్యాసం వివాదాస్పదమైనది కాదు. పాస్‌పోర్ట్ ఒక ముఖ్యమైన గుర్తింపు, ప్రయాణ పత్రం. కానీ పౌరసత్వం అనేది రాజ్యాంగం, పౌరసత్వ చట్టం నుంచి వస్తుంది తప్ప, ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక పత్రాన్ని కలిగి ఉండటం నుంచి రాదు" అని అమిత్ మాలవీయ స్పష్టం చేశారు.

**కేంద్రంపై ఆదిత్య ఠాక్రే ఫైర్**

అలాగే పాస్‌పోర్ట్ వివాదంపై శివసేన (యూబీటీ) నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే స్పందించారు. పోలీసుల ధ్రువీకరణ, విస్తృతమైన తనిఖీల తర్వాత మాత్రమే పాస్‌పోర్ట్‌లు జారీ చేస్తారని తెలిపారు. అయితే విదేశాంగ శాఖ బుధవారం చేసిన ప్రకటన అంతర్జాతీయంగా భారతీయ పాస్‌పోర్ట్‌ల హోదాపై గందరగోళాన్ని సృష్టించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చాలా గందరగోళంగా ఉన్న భారత విదేశాంగ విధానాన్ని మించి, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇంకెంత అసంబద్ధంగా మారగలదు? అని ఎద్దేవా చేశారు.

**ఇది చాలా విడ్డూరంగా ఉంది : జావేద్ అక్తర్**

మరోవైపు ఈ వివాదంపై ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణానికి సంబంధించిన పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి రుజువు కాదని విదేశీ వ్యవహారాల శాఖ చెబుతోంది. నిజంగానా? అంటే, ఒక వ్యక్తి భారతీయ పౌరుడేనని పూర్తిగా నిర్ధారించుకోకుండానే ఈ ప్రయాణ పత్రాన్ని జారీ చేస్తున్నారా? ఇది చాలా విడ్డూరంగా ఉంది" అని జావేద్ అక్తర్ పేర్కొన్నారు.

## చైనా లక్ష్యంగా భారత్ కొత్త వ్యూహం..



భారత సైనిక ఆధునికీకరణ కొత్త దశకు చేరుకుంటోంది. ఒకప్పుడు ప్రధానంగా పాకిస్థాన్‌ను దృష్టిలో పెట్టుకుని రక్షణ వ్యూహాలను రూపొందించిన భారత్.. ఇప్పుడు చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లపై మరింత దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాతన ఆయుధ వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. అంతర్జాతీయ పరిశోధనా సంస్థ SIPRI తాజా నివేదిక ప్రకారం.. చైనా సైనిక శక్తి పెరుగుతుండటం, పాక్‌తో దాని వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడటం భారత్ రక్షణ ప్రణాళికలపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో దూరప్రాంతాల్లోని లక్ష్యాలను కచ్చితంగా ఛేదించే సామర్థ్యాలను భారత్ వేగంగా పెంచుకుంటోంది. గతంలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి ఉన్న అణ్వాయుధ సామర్థ్య క్షిపణులకే పరిమితమైంది. ఇప్పుడు 3,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే క్షిపణులను సైన్యంలోకి తీసుకొస్తోంది. ఈ ఏడాది జనవరి నాటికి భారత్ వద్ద 24 అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ క్షిపణి సుమారు 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగలదని అంచనా. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్లు, సైబర్ దాడులు, కచ్చితమైన లక్ష్యఛేదన సామర్థ్యాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో భారత్ స్వదేశీ రక్షణ తయారీపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. 2014-15లో రూ.46,400 కోట్లుగా ఉన్న దేశీయ రక్షణ ఉత్పత్తి విలువ.. 2024-25 నాటికి రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంది. రక్షణ ఎగుమతులు కూడా రికార్డు స్థాయిలో రూ.38,400 కోట్లకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న యుద్ధాలు, ప్రాంతీయ ఘర్షణలు భారత్‌కు కొత్త పాఠాలు నేర్పాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో అధునాతన డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ ఆధారిత రక్షణ భాగస్వామ్యాలపై కేంద్రం మరింత దృష్టి పెడుతున్నట్లు నివేదిక పేర్కొంది.

## వెనిజులాలో భూకంప విలయం..



వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి. రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది. భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి. విపత్తు తీవ్రత దృష్ట్యా అమెరికా, మెక్సికో, ఖతార్, ఎల్‌సాల్వడార్ సహా పలు దేశాలు సహాయక బృందాలు, వైద్య సాయం పంపుతున్నాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

## రష్యాకు భారత పెట్రోల్..



ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో చమురు శుద్ధి కేంద్రాలు దెబ్బతినడంతో రష్యాలో పెట్రోల్ కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారత్ నుంచి పెద్ద ఎత్తున పెట్రోల్ దిగుమతి చేసుకునే దిశగా రష్యా అడుగులు వేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌కు చెందిన కీవ్ పోస్ట్ కథనం ప్రకారం.. భారత్ నుంచి సముద్ర మార్గంలో పెట్రోల్ దిగుమతులను ప్రోత్సహించేందుకు రష్యా తన పన్ను చట్టాల్లో మార్పులు చేయాలని భావిస్తోంది. భారత్ నుంచి పెట్రోల్ దిగుమతి చేసే కంపెనీలకు సబ్సిడీలు అందించే ప్రతిపాదనకు రష్యా పార్లమెంట్ బడ్జెట్ కమిటీ మద్దతు తెలిపినట్లు సమాచారం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా ముడి చమురుకు భారత్ అతిపెద్ద కొనుగోలుదారుగా మారింది. ప్రస్తుతం రోజుకు 15 లక్షల నుంచి 20 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. 2026 జూన్‌లో ఈ దిగుమతులు రోజుకు 26.6 లక్షల బ్యారెళ్ల రికార్డు స్థాయికి చేరినట్లు నివేదిక పేర్కొంది. భారత్‌లోని రిఫైనరీల్లో శుద్ధి చేసిన చమురులో కొంత భాగాన్ని పెట్రోల్, ఇతర ఇంధన ఉత్పత్తుల రూపంలో విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. 2025లో భారత్ పెట్రోల్ ఎగుమతులు రోజుకు 4 లక్షల బ్యారెళ్ల రికార్డు స్థాయికి చేరాయి. ఉక్రెయిన్ దాడుల కారణంగా రష్యా చమురు శుద్ధి సామర్థ్యం గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం రోజుకు సుమారు 85 వేల టన్నుల పెట్రోల్ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. వేసవి కాలంలో డిమాండ్ 1.11 లక్షల టన్నుల వరకు ఉంది. దీంతో రోజుకు దాదాపు 25 వేల టన్నుల కొరత ఏర్పడినట్లు నివేదిక వెల్లడించింది. పెట్రోల్ కొరత కారణంగా రష్యాలో ఇంధన ధరలు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందంటే కొందరు తేలికపాటి విమానాల నిర్వాహకులు విమాన ఇంధనానికి బదులుగా ఆటోమొబైల్ పెట్రోల్‌ను వినియోగించాల్సి వస్తోందని సమాచారం

# తుంగభద్ర నది మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

నీటి సమస్యలపై చర్చించారు. మూడు రాష్ట్రాలకు మేలు చేసే తుంగభద్ర జలాశయం కొత్త గేట్లతో కళకళలాడుతోంది. కర్ణాటకలోని హోస్పేటలో నూతన గేట్ల ప్రారంభోత్సవం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. కేంద్రమంత్రితో పాటు మూడు రాష్ట్రాల సీఎంలు, నీటిపారుదల శాఖా మంత్రులు, అధికారులు తరలివచ్చారు. ప్రాజెక్టు 17వ గేటును కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, 8వ గేటును కర్ణాటక సీఎం డీకే శివకుమార్, 19వ గేటును ఏపీ సీఎం చంద్రబాబు, ప్రాజెక్టు 20వ గేటును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



### ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. “తుంగభద్ర మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ఆరు నెలల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. కేంద్ర జలవనరులశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర తాగు, సాగు నీరు ఇచ్చింది. ఈ నది లేకపోతే చాలా సమస్యలు వచ్చేవి.

జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ఉంది. గంగ, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తుంది. సీఆర్ పాటిల్‌కు నదులు అనుసంధానం చేసిన అనుభవం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గోదావరి-కావేరిని కేంద్రం అనుసంధానం చేయాలి” అని చంద్రబాబు అన్నారు.

“తుంగా పానం - గంగా స్నానం ప్రసిద్ధ సామెత. తాగడానికి స్వచ్ఛంగా, తీయగా తుంగా నది ఉంటుంది. బహు పుణ్యానికి గంగా నది గొప్పది. తుంగభద్ర నది, మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ప్రాజెక్టులంటే ఆధునిక దేవాలయాలు వాటిని పరిరక్షించుకోవాలి. ప్రాజెక్టులు బాగుంటేనే భవిష్యత్తు తరాలకు భరోసా ఉంటుంది. ఆరు నెలల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం చరిత్ర. మూడు రాష్ట్రాలకు నాందిగా మారుతుంది. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర సాగు, తాగునీరు ఇచ్చింది. తుంగభద్ర లేకపోతే చాలా ప్రమాదం వచ్చేది. జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది.” - సీఎం చంద్రబాబు

### నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం

తుంగభద్ర నది ఒడ్డున బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. “తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం, అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా” అని రేవంత్?రెడ్డి తెలిపారు.

### ఆధునిక సాంకేతికతతో ప్రస్తుత డ్యామ్‌లు

ప్రస్తుత డ్యామ్‌లు ఆధునిక సాంకేతికతతో రూపొందుతున్నాయని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అన్నారు. 73 ఏళ్ల క్రితం మట్టితో నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు ఇప్పటికీ బాగుందని చెప్పారు. “ఈ ప్రాజెక్టులో ఒక్క గేటు కొట్టుకుపోవడం వల్ల అన్ని గేట్లూ మార్చాల్సిన పరిస్థితి వచ్చింది. నర్మద, సరోవర్ జలాలు మిళితం చేసి నదుల అనుసంధానం చేపట్టాం. ఈ ప్రక్రియతో గుజరాత్‌లో నదీజలాలు సమృద్ధిగా ఉన్నాయి. రూ.లక్ష కోట్లతో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో 3 నదులు అనుసంధానం చేపట్టాం” అని సీఆర్ పాటిల్ అన్నారు.

### ప్రాజెక్టు చరిత్ర

జీవనాడిగా పేరొందిన తుంగభద్ర ప్రాజెక్టు నిర్మించి 73 ఏళ్లు పూర్తయ్యాయి 2024 ఆగస్టులో వచ్చిన వరద వల్ల ఈ ప్రాజెక్టు స్పిల్ వేలోని 19వ గేటు కొట్టుకుపోయింది. అప్పటికప్పుడు నీటి వృధాను అడ్డుకునేందుకు సీఎం చంద్రబాబు సూచనతో సీనియర్ ఇంజనీర్ కన్నయ్యనాయుడు నేతృత్వం వహించి స్టాప్ లాక్ గేటు అమర్చారు. స్పిల్ వే గేట్లు అన్నీ మార్చాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇవ్వడంతో ఆ తర్వాత కాలంలో

# పవన్ కత్తి లేకుండా వచ్చే ఎన్నికల్లో యుద్ధానికి దిగుతున్నారా?

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వద్ద అస్త్రాలన్నీ దాదాపుగా ఇప్పటికే వాడేశారు. వచ్చే ఎన్నికల్లో ఇక వాడేందుకు ఎలాంటి అస్త్రాలు ఆయన వద్ద లేదు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లి ఏం చెప్పగలుగుతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతం వేరు. ప్రస్తుతం వేరు. భవిష్యత్ మరొలా ఉంటుంది. గత మూడు ఎన్నికల్లో తాను అధికారంలో లేకపోవడంతో ప్రజల వద్దకు వెళ్లి చెప్పేందుకు తగిన అంశాలున్నాయి. కానీ ఈసారి మాత్రం ఆయన అన్ని ఆయుధాలను వాడేశారు. మిగిలింది తమకు మరోసారి అధికారం ఇస్తే అభివృద్ధి సంక్షేమం అందిస్తామని మాత్రమే చెప్పగలిగేందుకు అవకాశముంటుంది.. 2014లో జనసేన పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ నాడు పోటీ చేయలేదు. నాడు టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు ఇచ్చారు. అనుభవమున్న నేతతో పాటు, నాడు మోదీ చరిష్మా పట్ల ఆకర్షితుడైన పవన్ కల్యాణ్ వారికి మద్దతు పలికారు. 2019 ఎన్నికలకు వచ్చే సరికి టీడీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మరొక కూటమిని ఏర్పాటు చేసుకుని బీజేపీ, టీడీపీలపై విమర్శలు చేశారు. కానీ నాడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన రెండు స్థానాలలోనూ ఓటమి చెందారు. జనసేన ఒకే ఒక స్థానం నుంచి గెలిచింది. 2024 ఎన్నికలకు వచ్చే సరికి చంద్రబాబు అరెస్ట్... టీడీపీ, బీజేపీతో జనసేన జట్టుకట్టడంతో కొంత ఆయుధాలు పుష్టిగా పవన్ కు లభించాయి. 2019 నుంచి వైసీపీ అధికారంలో ఉండటంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. 30 వేల మంది యువతులు మాయం అయ్యారని, లా అండ్ ఆర్డర్ దెబ్బతినిందని, అభివృద్ధి ఆగిపోయిందని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవంటూ జనంలోకి వెళ్లగలిగారు. తాము అధికారంలోకి వస్తే యువతతో పాటు మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని బహిరంగ సభల్లో చెప్పేందుకు వీలు కలిగింది. అయితే వచ్చే ఎన్నికల్లో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని మాత్రమే పవన్ కల్యాణ్ చెప్పగలరు. మరొక పార్టీని అధికారంలోకి రానివ్వవద్దని చెప్పడానికి పవన్ కల్యాణ్ వద్ద ఎటువంటి ఆయుధాలు లేవు. దీంతో పవన్ కల్యాణ్ ఆయుధాలు లేకుండా యుద్ధానికి దిగాల్సి వస్తుందన్న పరిస్థితి వస్తుంది. మరి వచ్చే ఎన్నికల్లో ప్రజలు, కాపు సామాజికవర్గం, అభిమానులు ఎలా రియాక్ట్ అవుతారన్నది చూడాలి.



### నేతల్లో టెన్షన్

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ చాలా మంది నేతలు సంతోషంగా లేరు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు మూడుసార్లు అధికారంలో ఉన్నప్పటి పరిస్థితికి చాలా తేడా వచ్చిందంటున్నారు. పార్టీ నాయకత్వ వైఖరి మారడమే కాకుండా, పార్టీ కేంద్ర కార్యాలయం ఇస్తున్న నివేదికలపైనే చంద్రబాబు ఎక్కువ ఆధారపడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి ఇచ్చే ఫీడ్ బ్యాక్ ను చూసి నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆరోపణలు సోషల్ మీడియాలోవెల్లువెత్తుతున్నాయి. సత్యవేడు, గంగాధర నెల్లూరు నియోకవర్గ ఎమ్మెల్యేలు బహిరంగంగానే దీనిపై ఆరోపణలు చేయడం విశేషం. ఇవే ఆరోపణలు అనేక మంది నేతలు ఆఫ్ ది రికార్డుగా చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు సామర్థ్యం, అనుభవంపై నేతలకు నమ్మకం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం చంద్రబాబు ఇతర పార్టీల పై ఆధారపడుతుండటంతో కొంత నేతలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు టిక్కెట్ దక్కుతుందో? లేదో? అన్న టెన్షన్ కూడా వారిలో ఉంది. మిత్రపక్షాలు వత్తిడి తెస్తే ఏ నియోజకవర్గాన్ని అయినా వారికి అప్పగించేందుకు సిద్ధంగా ఉండేలా చంద్రబాబు వ్యవహార శైలి ఉందని నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే గతంలో మాదిరిగా ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టడంలో నేతలు ముందుకు రావడం లేదు. ప్రధాన రీజన్ ఇక పార్టీలో తమకు ప్రాధాన్యత ఉంటుందో లేదో అన్న అనుమానమే వారిని సైలెంట్ గా మార్చేసిందంటున్నారు. మరొకవైపు చంద్రబాబు వ్యూహంపై అనేక మంది కార్యకర్తలు, నేతలకు నమ్మకం మాత్రం సడలలేదు. చంద్రబాబు అనేక సార్లు పార్టీ ఓటమి పాలయినా తిరిగి అధికారంలోకి వచ్చేలా చేయగలడంలో సక్సెస్ అయిన తీరును చూసి నేతలు నమ్మకంతో ఉన్నారు. అలాంటి వారికి కూడా ఇటీవల జరుగుతున్న పరిణామాలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ 175 నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్, ఓటు బ్యాంకు ఉంది. అలాంటి సమయంలో గెలుపోటములపై ఆధారపడకుండా పార్టీ నియోజకవర్గాల్లో బలహీన పడకుండా చేయాల్సిన బాధ్యత కూడా చంద్రబాబుపైనే ఉంది. మరి రానున్న కాలంలో

# రైల్వేజంక్షన్ గా కుప్పం

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త రైల్వే జంక్షన్ అందుబాటులోకి రానుంది. రెండేళ్లలో కుప్పం రైల్వే జంక్షన్‌గా మారనుంది. కర్ణాటకలోని మారికుప్పం నుంచి చిత్తూరు జిల్లా కుప్పం వరకూ కొత్త రైల్వేట్రాక్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పనులలో రైల్వే అధికారులు వేగం పెంచారు. ప్రస్తుతం ఈ మార్గంలోని భూములను చదును చేసే పనులు జరుగుతున్నాయి. కర్ణాటక సరిహద్దుల నుంచి ఏపీ సరిహద్దు వరకు భూమిని చదును చేసే పనులను చేపడుతున్నారు. ఇందులో ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి . అలాగే బిసానత్తం నుంచి కుప్పం వరకు 18 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం 269 ఎకరాల భూమిని సేకరించారు. ఈ నూతన రైలు మార్గం ఏర్పాటు కోసం రూ.363 కోట్లు అంచనాలతో పనులు జరుగుతున్నాయి. 2028 మార్చికల్లా పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలో ఉంటుంది కుప్పం. రెండు రాష్ట్రాలకు సుమారుగా 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చెన్నై బెంగళూరు రైల్వే మార్గంలో కుప్పం రైల్వేస్టేషన్ ఉండటంతో.. రోజూ పదుల సంఖ్యలో రైళ్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వేశాఖ కుప్పం రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలోనే 2011లో కుప్పం - మారికుప్పం మధ్యన కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశారు.23.7 కి.మీ. మేరకు కుప్పం రామకుప్పం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ అధికారులు ప్రణాళికలు రచించారు. కుప్పం, మల్దేపల్లె, నక్కనపల్లి, గుండ్లసాగరం, కనమనపల్లె, అగరం, కుప్పిగానిపల్లి, కోటచెంబగిరి, పొగురుపల్లె, బిసానత్తం, అత్తిసత్తం మీదుగా మారికుప్పం వరకూ ఈ ట్రాక్ నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే భూసేకరణ పూర్తి చేసింది. అలాగే మారికుప్పం ప్రాంతం నుంచి కర్ణాటక సరిహద్దు వరకు పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యి కుప్పం-మారికుప్పం రైల్వేట్రాక్ అందుబాటులోకి వస్తే.. ఈ మార్గంలో ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు పెరుగుతాయి. అలాగే కుప్పం రైల్వేస్టేషన్ జంక్షన్‌గా రూపుదిద్దుకుంటుందని

## రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళుతోంది

-మొదటిపేజీ తరువాయి

రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని సూపర్ సిక్స్ తరహాలో హామీ ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని మండిపడ్డారు. తమ వైసీపీ ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.4,969 కోట్ల మేర వడ్డీ రాయితీతో పాటు ఆసరా, చేయూత వంటి స్కీమ్స్‌తో ఆర్థిక భరోసా ఇచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని జగన్ ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు, మళ్లీ ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లోనూ రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ.. ఆ నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, గ్రౌండ్ లెవెల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ వడ్డీ రాయితీ అమలు చేయకపోవడం వల్ల గత రెండేళ్లలో డ్వాక్రా మహిళలకు సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం జరిగిందని విమర్శించారు. 2023-24లో రూ.49,696 కోట్లుగా ఉన్న డ్వాక్రా రుణ వృద్ధి.. కూటమి పాలనలో 2024-25 నాటికి రూ.41,623 కోట్లకు, 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు పడిపోయిందని అన్నారు. అంతేకాదు, 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి -3.22 శాతంగా నమోదైందని... ఇది ఏపీలో స్పష్టమైన ఆర్థిక మాంద్యానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరిస్తూ, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఏపీ పర్యాటక రంగానికి మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా పర్యాటక రంగాభివృద్ధిపై పలు కీలక సూచనలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.

### సీఎం, డిప్యూటీ సీఎంల మార్గదర్శకత్వంలో

రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. జులై రెండవ వారంలో పర్యాటక శాఖతో ప్రత్యేకంగా భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారి సూచనలు, మార్గదర్శకాలతో తదుపరి కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే, సెప్టెంబర్‌లో జరగనున్న ‘ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్’ సమావేశంపై అధ్యయనం చేసి ఒక నివేదికను సిద్ధం చేయనున్నట్లు చెప్పారు.

### ఏపీ ఛాంబర్స్ చేసిన కీలక ప్రతిపాదనలు ఇవే

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ పలు ముఖ్యమైన సూచనలు చేసింది. పరిశ్రమలు, హాస్పిటాలిటీ, ట్రావెల్, ఏవియేషన్, లాజిస్టిక్స్ రంగాలు, ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులతో కలిపి ఒక ‘టూరిజం స్టాక్‌హోల్డర్ అడ్వైజరీ కౌన్సిల్’ను ఏర్పాటు చేయాలని కోరింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుమారు 30 లక్షల మంది ప్రవాసాంధ్రులను భాగస్వాములను చేయాలని, అంతర్జాతీయ రోడ్‌షోల ద్వారా ‘విజిట్ ఏపీ’ ప్రచారాన్ని గ్లోబల్ స్థాయిలో ప్రమోట్ చేయాలని సూచించింది.

రూ.50 కోట్ల లోపు వ్యయంతో చేపట్టే ఎంఎస్‌ఎంఈ పర్యాటక ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని పేర్కొంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక ‘ఫాస్ట్ ట్రాక్’ విధానం తీసుకురావాలని తెలిపింది. భద్రతా ప్రమాణాలతో కూడిన సింగిల్-విండో రిజిస్ట్రేషన్ ప్రక్రియను తీసుకురావాలని, వాటిని పర్యాటక శాఖ అధికారిక పోర్టల్ ద్వారా ప్రమోట్ చేయాలని చెప్పింది. ప్రైవేట్ భూముల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చేటప్పుడు ప్రమోటర్ల ఆర్థిక బలం, వారి గత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపింది.

### కొత్త పర్యాటక సర్క్యూట్‌ల అభివృద్ధి

రాష్ట్రంలోని పలు ప్రాంతాలను కలుపుతూ పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయాలని ప్రతినిధులు కోరారు. విజయవాడ-అమరావతి-సూర్యలంక - పాండురంగాపురం - ఓడరేవు - చీరాల ప్రాంతాలను కలుపుతూ బీచ్ కారిడార్ అభివృద్ధి చేయాలని అన్నారు. విశాఖపట్నం - అరకులోయ సర్క్యూట్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. గండికోట - బెలూమ్ గుహలు - యాగంటి టూరిజం సర్క్యూట్‌గా మార్చాలని కోరారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న లేపాక్షి, గండికోట, బెలూమ్ గుహలకు యునెస్కో గుర్తింపు వచ్చేలా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

### మేనేజ్‌మెంట్ కమిటీలు, క్రూజ్ ఆపరేటర్లతో చర్చలు

ప్రధాన పర్యాటక ప్రాంతాలలో స్థానిక ప్రజలు, అధికారులు, ఆపరేటర్ల భాగస్వామ్యంతో ‘డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కమిటీలు’ వేయాలని ప్రతిపాదించారు. ప్రత్యేక యాత్రా సర్క్యూట్‌ల కోసం రైల్వేలు, ఎయిర్‌లైన్స్, క్రూజ్ ఆపరేటర్లతో వెంటనే చర్చలు జరపాలని కోరారు. ఏపీ ఛాంబర్స్ చేసిన ఈ ప్రతిపాదనలపై మంత్రి కందుల దుర్గేశ్ సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న పర్యాటక ప్రాజెక్టుల క్లియరెన్స్‌ను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. పర్యాటక ప్యాకేజీల ప్రమోషన్ కోసం ఏపీ ఛాంబర్స్ నెట్‌వర్క్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో అందరి సమన్వయంతో పర్యాటక రంగాన్ని అగ్రగామిగా నిలబెడతామన్నారు.

## యువతను మాదకద్రవ్యాల నుంచి రక్షించాలి

-మొదటిపేజీ తరువాయి

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న కఠిన చర్యలను ప్రశంసిస్తూ, రాష్ట్రం సాధించిన “జీరో గంజాయి సాగు” విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అక్రమ గంజాయి సాగు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ, ముఖ్యంగా ఈగల్ బందాలు నిరంతరం చేస్తున్న కషిని ఆమె అభినందించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ చరిత్రను ప్రస్తావిస్తూ, 1980ల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్య వేగంగా విస్తరించిందని, అప్పటి నుండి సమాజాలకు పెద్ద సవాలుగా మారిందని మంత్రి పేర్కొన్నారు. ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ‘జీరో గంజాయి సాగు’ సాధన నిరంతర అమలు చర్యలు, నిఘా ఆధారిత ఆపరేషన్లు మరియు ప్రజల భాగస్వామ్య ఫలితం. మా లక్ష్యం కేవలం చట్ట అమలు మాత్రమే కాదు; యువత జీవితాలను రక్షించడం, సమాజంలో అవగాహన పెంపొందించడం, భవిష్యత్ తరాలను మాదకద్రవ్యాల ముప్పు నుండి కాపాడడం కూడా అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఈగల్ సెల్ ఎస్పీ నాగేశ్ బాబు, ఈగల్ సెల్ ఎస్పీ శస్వరూపారాణి, విఐటి--ఏపీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర, ఖదీర్ పాషా డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ వెల్ఫేర్) తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి నిధులు షిర్డికి ఇవ్వడం లేదా

**విజయవాడ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల నుంచి భారీ సంఖ్యలో విరాళాలు అందుతున్నాయి. ఈ నిధులతో వెంకన్న ఆలయాలతో పాటు ఇతరత్రా ఆలయాల నిర్మాణం, అభివృద్ధి, ఆయా ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు సమర్పిస్తున్న విరాళాలను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలక మండలి నిర్ణయం మేరకు వెచ్చిస్తున్నారు. అయితే షిరిడీ సాయి మందిరాలకు ఈ నిధులు అందడం లేదు. ఇదే విషయంపై తాజాగా వచ్చిన ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ట్రస్టు నిధుల వినియోగంపై మరోమారు స్పష్టత ఇచ్చారు.శ్రీవాణి నిధులను హిందూ ధర్మశాస్త్రంలో పేర్కొన్న ఆలయాలకు మాత్రమే వెచ్చించాల్సి ఉంది. ఈ నిబంధన మేరకే టీటీడీ నిర్ణయం తీసుకుంటూ ఉంది. తిరుమలతో పాటు ఇతరత్రా హిందూ ఆలయాలన్నింటికీ దాదాపుగా ఈ ట్రస్టు నిధులను వెచ్చించే అవకాశం ఉంది. అయితే షిరిడీ సాయి ఆలయాల విషయానికి వచ్చేసరికి ఈ ట్రస్టు నిధులను వెచ్చించడానికి వీల్లేని పరిస్థితులు ఉన్నాయి. ఎందుకంటే షిరిడీ సాయి ఆలయం హిందూ ధర్మశాస్త్రంలో పేర్కొనబడలేదు. హిందూ ధర్మశాస్త్రాల్లో పేర్కొన్న దేవాదిదేవుల ఆలయాల వృద్ధి కోసం మాత్రమే ఈ నిధులు వెచ్చించాలని ఓ స్పష్టమైన నిబంధన అమలు అవుతోంది.ఇవే అంశాలను ప్రస్తావించిన మంత్రి ఆనం? అయినా శ్రీవాణి ట్రస్టు నిధుల కోసం వేచి చూసే పరిస్థితి షిరిడీ సాయి ఆలయానికి లేదని చెప్పారు. హిందూ దేవుళ్లకు కేవలం హిందువులు మాత్రమే భక్తులుగా కొనసాగుతుండగా? షిరిడీ సాయికి హిందువులతో

# గోకవరం మండలం జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 25::**గోకవరం మండలంలోని జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి.) నందు ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందస్తు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వైద్య సిబ్బంది, ఎం.ఎల్.హెచ్.పీలు, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జి. కొత్తపల్లి పి.హెచ్.సి. వైద్యాధికారి డా. నిఖిత మాట్లాడుతూ, 28-06-2026న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో వ్యాధి వల్ల చిన్నారులు జీవితాంతం అంగవైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, ఈ వ్యాధిని పూర్తిగా నివారించడానికి పోలియో చుక్కలు అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని తెలిపారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన అన్ని పోలియో బూత్‌లలో ఉదయం నుంచే చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్ కాంప్లెక్స్ వద్ద ప్రత్యేక ట్రాన్సిట్ బూత్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించిన ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, నిర్మాణ ప్రాంతాలు మరియు సంచార జాతుల కుటుంబాల వద్దకు ప్రత్యేక బృందాలను పంపించి అక్కడి చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. పల్స్ పోలియో కార్యక్రమం అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించి, ఏ చిన్నారి కూడా చుక్కలు వేయించుకోకుండా మిగలకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో కేంద్రానికి తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పోలియో కేంద్రాల నిర్వహణ, వ్యాక్సిన్ భద్రపరచడం, కోల్డ్ చైన్ సిస్టమ్ నిర్వహణ, గృహ సందర్శనలు, ఫింగర్ మార్కింగ్, హౌస్ మార్కింగ్ తదితర అంశాలపై సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో హెచ్.వి. రాజేశ్వరి, ఎం.పీ.హెచ్.ఏలు పవన్, శ్రీనివాస్ మాట్లాడుతూ పోలియో బూత్‌ల నిర్వహణ, వ్యాక్సిన్ రవాణా, నిల్వ విధానాలు మరియు కోల్డ్ చైన్ నిర్వహణపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్. పీలు, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు. ప్రజలందరూ సహకరించి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు.

# నెల్లిపాక త్రిముఖ ప్రసన్న దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి 'కంబాల' భారీ విరాళం!

### ఆలయ అభివృద్ధికి రూ. లక్ష సాయం దాత కంబాల శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

### ఆలయ కమిటీకి చెక్కు అందజేసిన బీజేపీ, టీడీపీ ముఖ్య నాయకులు

**ఎటపాక, జూన్ 25 (ప్రజాజ్యోతి):** భక్తిభావం, దాతృత్వం కలగలసిన వేళ.. ఎటపాక మండలం నెల్లిపాక గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. గ్రామంలో అత్యంత వైభవంగా నిర్మిస్తున్న శ్రీ త్రిముఖ ప్రసన్న దుర్గా దేవి అమ్మవారి ఆలయ నిర్మాణానికి, అభివృద్ధి పనులకు గాను విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామ సేన అధ్యక్షులు, జగ్గంపేట బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆలయ పునర్నిర్మాణంలో తన వంతు బాధ్యతగా ఆయన రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) విరాళాన్ని అందజేశారు. గురువారం నెల్లిపాకలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ లక్ష రూపాయల చెక్కును బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, బీజేపీ మండల అధ్యక్షులు నలజాల శ్యామ్, టీడీపీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ మరియు ఇతర కూటమి నాయకులు కలిసి ఆలయ కమిటీ సభ్యులకు ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక





కేంద్రాలుగా విలసిల్లే ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణలో కంబాల శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాంధీ, వెంకన్న, కామేశ్వరిలతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక భక్తులు మరియు నెల్లిపాక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కంబాల శ్రీనివాస్ చేసిన ఈ సాయానికి ఆలయ కమిటీ, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

### : గొల్లప్రోలులో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో

### 101 కొబ్బరికాయల ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం త్వరగా, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ గొల్లప్రోలు వైఎస్సార్సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లప్రోలు టౌన్‌లోని కొత్తపేటలో వేంచేసియున్న ప్రసిద్ధ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

**భక్తిశ్రద్ధలతో 101 కొబ్బరికాయల మొక్కులు**

వైఎస్సార్ కాకినాడ జిల్లా కార్యదర్శి అముజూరి రాంబాబు పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ముద్రగడ పద్మనాభం ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఆయనకు ఉన్న ఆరోగ్య సమస్యలు తొలగిపోయి మళ్లీ ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా అముజూరి రాంబాబు ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, ఏకధాటిగా 101 కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.

**ముద్రగడ సేవలు మరువలేనివి - అముజూరి రాంబాబు**

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అముజూరి రాంబాబు మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం నిస్వార్థ ప్రజా నాయకుడని, ఆయన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్సీపీ శ్రేణులు బలంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న వైఎస్సార్సీపీ శ్రేణులు**

:ఈ వినూత్న ఆధ్యాత్మిక కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్యాధికారులు, స్థానిక నేతలు భాగస్వామ్యమయ్యారు. పాల్గొన్న వారిలో మాజీ సొసైటీ అధ్యక్షులు జ్యోతుల భీముడు, వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షులు మైనం రాజా, ప్రముఖ నాయకులు చెక్కపల్లి ధర్మరాజు, కుర్రు సత్యనారాయణ, రెడ్ల రెడ్డి, బలిరెడ్డి శ్రీను, అముజూరి గోవింద్, అముజూరి గన్నారావు, కరెడ్ల నాగేశ్వరరావు,సూరిశెట్టి సూరిబాబు, గంటా సత్తిబాబు, ఈరుగుల రమేష్ తదితరులు ఉన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు నాయకులకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ముద్రగడ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మండలంలో ఉపాధి హామీ పండ్ల తోటల పెంపకం

### : పాల్గొన్న జనసేన నేత జ్యోతుల శ్రీనివాస్



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పండ్ల తోటల పెంపకం కార్యక్రమం రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి ఒక గొప్ప ప్రయత్నమని జనసేన పార్టీ గొల్లప్రోలు మండల అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ అన్నారు. మండలంలో జరుగుతున్న పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో ఆయన పాల్గొని, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. వ్యవసాయాభివృద్ధే గ్రామాభివృద్ధికి అసలైన పునాది అని, రైతు సంక్షేమమే లక్ష్యంగా అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు చేరేలా అధికారులు, నాయకులు కృషి చేయాలని జ్యోతుల శ్రీనివా స్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, కూలీలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ



**హోళగుంద, జూన్ 25, ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని చిన్నహ్యాట, సులువాయి గ్రామాలలో రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు గురువారం నాడు ఆలూరులోని ఏడిఏ కార్యాలయంలో జాతీయ ఆహార నూనెగింజల పథకం 2026-27 వ్యాల్యూ చైన్ క్లస్టర్ కింద బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి, ఆలూరు ఏడిఏ చెంగళ రాయుడు,మరియు హోళగుంద మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ల పర్యవేక్షణలో 'టి సి జి ఎస్-1694' రకం వేరుశనగ విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఎఫ్ పి ఓ, ఎం ఎ సి ఎస్ లిమిటెడ్ - మద్దికెర వారు సంయుక్తంగా నిర్వహిస్తూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సరికొత్త వేరుశనగ వంగడాలను రైతులకు సబ్సిడీపై అందిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ విరుపాక్షి, గ్రామ వ్యవసాయ సహాయకులు తిరుమలేష్, రాజు నాయక్, ధరణిలతో పాటు మండల పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డోన్ డిపో నందు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 25** నంద్యాల జిల్లా డోన్ టౌన్ కొత్త బస్టాండ్ నందు బస్సుడిపో అధ్యక్షులు జుఖ సీతారాం రెడ్డి అలాగే చీవీఖ॰ూ అధ్యక్షులు రామయ్య చారి ఆధ్వర్యంలో రెండవ రోజు ధర్నా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మౌలాలి మాట్లాడుతూ1 ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీద్వారా నడపాలి. 2ఆర్టీసి లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. 3 పి.ఆర్.సి కమిటీని వేసి వెంటనే ప్రకటించాలి .4. డి ఎ అరియర్స్ వెంటనే చెల్లించాలి. మొదలగు డిమాండ్లతో రెండవ రోజు ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కామేశ్వరయ్య, రసూల్ ,ఎల్.వి రంగయ్య, రమణారెడ్డి ,ఆర్ బి శంకర్, పి శ్రీనివాసులు ఎమ్ వి రాముడు, కె శ్రీరాములు ,నాగార్జున మాధవస్వామి ,ఈ మాంసాహెబ్, సుధాకర్ స్వాములు ,రూతమ్మ లక్ష్మీదేవి, కె ఎస్ రావు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనడం జరిగినది

## మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్......

**( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ఓటర్ల లిస్టు వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం**



**మెలియాపుట్టి (ప్రతినిధి)పి రవికుమార్ రెడ్డిప్రజా జ్యోతి జూన్ 25 :** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగముగా మెలియాపుట్టి మండలంలోని చాపర, మెలియాపుట్టి గ్రామపంచాయతీలో ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగముగా బి ఎల్ ఓ ఉ బి ఎల్ ఎ కలిసి ఇంటిమురేషన్ ఫారములు ఇవ్వడం జరుగుతున్నది. పై కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు ఏనుగుతల సూర్యం అదే విధంగా ఇప్పిలి నారాయణరావు రాష్ట్ర వైఎస్సార్ టి యు సి జాయింట్ సెక్రెటరీ, మెండ సింహాచలం పాతపట్నం నియోజకవర్గం ఇంటలెక్చువల్ కమిటీ అధ్యక్షులు వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు పోలాకి జయముని రావు, (ఎంపీపీ) బైపోతు ఉదయ్ వైయస్ఆర్సీపీ మండల బూత్ కమిటీ అధ్యక్షులు మండల వైయస్సార్సీపి యూత్ అధ్యక్షుడు పరపటి రవికుమార్ రెడ్డి, చాపర బి ఎల్ ఏ లు కమ్మ కట్ల తారకేశ్వరరావు రెడ్డి, మజ్జి సింహాచలం, గేదెల యుగంధర్ అలాగే మెలియాపుట్టి బి ఎల్ ఎ లు పరపటి యోగేశ్వరరావు రెడ్డి పరపటి రవికుమార్ బొంతు రవికుమార్, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొని ఓటర్లకి అవగాహన కల్పించడం జరిగింది.

## పాతపట్నంలోప్రజాదర్బార్. ఎమ్మెల్యే ఎంజీ ఆర్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం శాసనసభ్యులు వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ ప్రజా దర్బార్ లో,,. 19 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ప్లాస్టిక్ బాటిల్స్ ని నిషేధిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

**స్థానికంగా లభించే స్వచ్ఛమైన**

**గాజు సీసాలలోనీళ్లు తాగుదాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం. అనంతగిరి మండలం.**

**జూన్ 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మైదాన ప్రాంతాల నుండి వ్యాపారులు సరఫరా చేయుచున్న ప్లాస్టిక్ మంచినీటి బాటిల్స్ నీళ్లు గిరిజన ప్రాంత ప్రజలు ఉపయోగించడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురికావడమే కాకుండా తాగిన ప్లాస్టిక్ బాటిల్స్ ను విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలలో విడిచిపెట్టడంతో బహిరంగ విడిచిపెట్టిన ప్లాస్టిక్ బాటిల్స్అలాగే కొంత కాలం వరకు ఎక్కడికక్కడ నిలువ ఉండడంతో పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతుంది. ఈ విషయం ప్రజలు గమనించి ప్లాస్టిక్ బాటిల్స్.ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం వల్ల ఎంతటి ప్రమాదం వాటిల్లుతుందో ప్రభుత్వం కూడా పదే.పదేసార్లు హెచ్చరికలు చేస్తూ వాటి వల్ల కలిగే అనర్థాల గూర్చి అవగాహన ర్యాలీలు. గ్రామ సభల ద్వారా చైతన్య పరుస్తున్నప్పటికీ స్థానికంగా నివసిస్తున్న మనం పెడచెవిని పెట్టి మన ఆరోగ్యాన్ని మనమే నాశనం చేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలు చైతన్యవంతులై ఇక మీదట నుండి ప్లాస్టిక్ వాడకంపై నిషేధ పోరాటం చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉంది. ఈ మధ్యకాలంలో గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజానీకం త్రాగడానికి స్వచ్ఛమైన నీరు లభించక కలుషితమైన నీరు ఉపయోగించడం వల్ల మలేరియా.డయేరియా వంటి వ్యాధులు సోకి మృతి చెందిన సందర్భాలు అనేక ఉన్నాయి కలుషితమైన నీరును ఉపయోగించడం వల్ల ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి. మరి ఇటువంటి సందర్భాల్లో మనం ఏమి చేయాలి అనేది ఆలోచించిపూర్తిగా గిరిజన ప్రాంతంలో ప్లాస్టిక్ నిషేధం అయ్యేంతవరకు బహిరంగ పోరాడి ఇక మీద నుండి ప్రభుత్వం గాజుసీసాలు ద్వారా తయారయ్యే మంచినీరును సరఫరా చేసేటట్లు చర్యలు తీసుకునే విధంగా మన పోరాటం ప్రారంభించవలసిన ఆవశ్యకత మనందరి మీద ఉంది. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వద్దు గాజు సీసాలే ముద్దు గాజు సీసాలలో నీళ్లు తాగుదాం. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

## సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే వసంత...!!!



**జి.కొండూరు :( జూన్ 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీటిని గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నారుమళ్లకు అవసరమైన నీటిని అందించేందుకు ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. గుంటుపల్లి ఎత్తిపోతల పథకం పరిధిలోని సుమారు రెండు వేల ఎకరాల ఆయకట్టుకు ఈ నీటి విడుదలతో ప్రయోజనం చేకూరనుంది.ప్రస్తుతం వరి సాగు ప్రారంభ దశలో ఉండటంతో నారుమళ్ల పెంపకానికి నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సూచించారు. రైతులు సకాలంలో సాగు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.వ్యవసాయ ఉత్పాదకత పెరగడంతో పాటు రైతుల ఆదాయం మెరుగుపడేలా సాగునీటి వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. నీటి వినియోగంలో రైతులు సమన్వయంతో వ్యవహరించి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు.

**జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పేకేటి సుబ్రమణ్యం.**




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేవలం ఒక రాష్ట్రానికే పరిమితమైన నాయకుడు కాదని, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అత్యున్నత నాయకుడని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పేకేటి సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. దేశానికి సరికొత్త దిశానిర్దేశం చేసే అద్భుతమైన నాయకత్వ లక్షణాలు పవన్ కళ్యాణ్లో ఉన్నాయని ఆయన కొనియాడారు.ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీకి చెందిన కొంతమంది కాపు నాయకులు పవన్ కళ్యాణ్పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను పేకేటి సుబ్రహ్మణ్యం తీవ్రంగా ఖండించారు. కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, వ్యక్తిగత లబ్ధి కోసమే జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ నేతలతో ఇలాంటి నీచమైన విమర్శలు చేయిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ సాధిస్తున్న అపారమైన కీర్తి, ప్రతిష్టలను చూసి ఓర్వలేకనే జగన్ అండ్ కో ఈ విధమైన ఈర్ష్యాద్వేషాలను వెళ్లగక్కుతోందని విమర్శించారు.పిఠాపురం మెగా ఫ్యామిలీ కంచుకోటగతంలో ప్రజారాజ్యం పార్టీ సమయంలో వంగా గీత పిఠాపురం ప్రజలకు అస్సలు పరిచయం లేకపోయినా, కేవలం మెగాస్టార్ చిరంజీవి ముఖం చూసి ఇక్కడి ప్రజలు ఆమెను ఎమ్మెల్యేగా గెలిపించిన చరిత్రను సుబ్రహ్మణ్యం గుర్తు చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో కాపులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉన్నారని, ఈ ప్రాంతం మొదటి నుంచి మెగా ఫ్యామిలీకి కంచుకోటగా మారిందని చెప్పారు. ప్రస్తుతం పిఠాపురం పవన్ కళ్యాణ్ తిరుగులేని బలమైన స్థావరంగా నిలిచిందని స్పష్టం చేశారు.జగన్ మోహన్ రెడ్డి పెంపుడు కుక్కల్లా కొందరు నేతలు మాట్లాడుతున్నారని, గతంలో కురసాల కన్నబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. కన్నబాబు ఏ సెంటర్ జైలుకు వెళ్లి వైసీపీలో జాయిన్ అయ్యారో, జగన్ శరణు ఎందుకు కోరారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల జగన్ తుగ్లక్ పాలనలో కేవలం అప్పులు తెచ్చి పప్పులు బెల్లాలు పంచినట్టు సంక్షేమం గురించి మాట్లాడారే తప్ప, రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ తెచ్చి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను చూసి తట్టుకోలేకనే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర పునర్నిర్మాణం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్కు ప్రజలందరూ అండగా నిలవాలని పేకేటి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా కుల రాజకీయాలు, విద్వేష పూరిత ప్రసంగాలు పక్కన పెట్టి, ప్రజాసేవలో కనీస మంచితనం, మానవత్వాన్ని ప్రదర్శించాలని హితవు పలికారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పిఠాపురం మండలంలో సుమారు రూ.5 లక్షల ఆర్థిక సాయం





**పేద ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**కాకినాడ జిల్లా పిఠాపురం మండలం:(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో పిఠాపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ.4,71,232/- (సుమారు రూ.5 లక్షలు) ఆర్థిక సాయం మంజూరైంది.చిత్రాడ, మల్లం, కొలంక, కుమారపురం విరవ, విరవాడ, వెల్దుర్తి, జల్లూరు గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి దరఖాస్తులను పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఈ ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ చెక్కులను పిఠాపురం మండల ఇంచార్జి వెన్నా జగదీష్ ఆధ్వర్యంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్, మరియు గ్రామ ఇంచార్జులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, సాధకులు మరియు కూటమి ప్రభుత్వ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పిఠాపురం మండలం ఇంచార్జ్ వెన్నా జగదీష్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్ని అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.లబ్ధిదారులు ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి, అలాగే సహకరించిన అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారని ప్రజల కోసం ప్రజలతో కలిసి" అనే లక్ష్యంతో జనసేన పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకాపల్లి సూర్యప్రకాశ్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్), కారపురెడ్డి వెంకటేష్ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, సాధకులు, గ్రామ ఇంచార్జులు మరియు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, అక్షరాభ్యాస కార్యక్రమాలు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండల పరిధిలోని చేబ్రోలు, గొల్లప్రోలు, మల్లవరం, విజయనగరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో (ఎస్సీ ఏరియా-2 అంగన్‌వాడీ కేంద్రంలో) గురువారం పలు ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐదేళ్లు నిండిన చిన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రాథమిక పాఠశాలలకు పంపేందుకు 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకను నిర్వహించారు. అలాగే ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేరిన చిన్నారులకు ప్రజాప్రతినిధులు, గ్రామ జనసేన కూటమి నాయకుల చేతుల మీదుగా ఘనంగా అక్షరాభ్యాసం (అక్షర స్వీకారం) చేయించారు.

**ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ**

:అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు గాను ప్రభుత్వం తరఫున అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పంపిణీ చేశారు.

**కొత్త మెనూ, నవచేతన యాప్‌పై అవగాహన**




ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ వివరాలను గర్భిణులు, బాలింతలు, తల్లులకు వివరించారు. పిల్లల పౌష్టికాహారం, కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రవేశపెట్టిన 'నవచేతన' మొబైల్ యాప్ పనితీరు, దాని ప్రాముఖ్యత గురించి లబ్ధిదారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, జనసేన కూటమి నాయకులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా కేంద్రాల పరిధిలోని తల్లులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీతం తీసుకుని ప్రైవేట్ స్కూళ్లు నడిపేవారిని ఉద్యోగం నుంచి తొలగించాలి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (ప్రజాజ్యోతి)** కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలో.. ఎటువంటి అనుమతులు లేకుండా సంకల్ప కోచింగ్ సెంటర్ ముసుగులో సాక్షాత్తు ప్రభుత్వ ఉద్యోగులు పాఠశాలను నిర్వహిస్తున్నారని నిబంధనలకు నీళ్లు వదలి విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులను నిలువు దోపిడీ చేస్తూన్నారని ఏఐఎస్ఎ, ఏఐఎస్బి, పి ఎస్ యు ఏఐవైఎల్ అనిల్, రాజేంద్ర సుబ్బారాయుడు, చిరంజీవి. అఖిల్. ప్రసాదు, లు ఆవేదన వ్యక్తం చేసారు.. ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ,, ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, పాఠశాలలు నిర్వహించడం చట్టవిరుద్ధమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులే విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘ నాయకులపై ఎదురుదాడికి దిగడం, కేసులు పెడతామని




బెదిరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ప్రభుత్వాన్ని విద్యాశాఖను మోసం చేస్తూ అక్రమంగా విద్యా వ్యాపారం సాగిస్తున్న వారిపై వెంటనే విచారణ జరిపి, సంకల్ప కోచింగ్ సెంటర్‌ను సీజ్ చేయాలని కోరారు. అలాగే ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులను సేవల నుంచి శాశ్వతంగా తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి ప్రజలను దోచుకునే వారిని ప్రభుత్వం ఉపేక్షించరాదని, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని వారు తెలిపారు.

## సీసీ రోడ్డుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన జిల్లా ఎస్సీ సెల్ ప్రధా కార్యదర్శి లొడ్డ శేఖర్

**బేతంచెర్ల: జూన్ 25,(ప్రజా జ్యోతి)**డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు, మండల టీడీపీ అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ యస్ రంగాపురం గ్రామంలోని కొండపేట వీధిలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడ్డ శేఖర్, ఎల్లయ్య పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడ్డ శేఖర్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నా మని, ఈ రోడ్డు నిర్మాణంతో కొండపేట వీధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి



టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ ,పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి యువ నాయకులు దాట్ల సుబ్బరాజు



**కౌతాళం జూన్ 25 ప్రజా జ్యోతి** కౌతాళం గ్రామంలో బూత్ నెంబర్ 170 నందు జరుగుతున్న సర్ సర్వేలో దాట్ల కృష్ణంరాజు ఆదేశాల మేరకు వైసీపీ యువ నాయకుడు దాట్ల సుబ్బరాజు పాల్గొని ఓటర్ల వెరిఫికేషన్ సక్రమంగా జరుగుతుందో లేదో తెలుసుకోవడం జరిగినది.ఏదైనా సమస్య ఉంటే ప్రజలు తనని నేరుగా కలవచ్చని అన్నారు అక్కడికి వచ్చిన బిఎల్ఓని మరియు అధికారులను ఓటర్ల వెరిఫికేషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోవైఎస్సార్సీపీ నాయకులు గణపతి రాజు, కుమార్ రాజు,డాక్టర్ అప్పులు, రాజ్యహమ్మద్, ఆనంద్, ఉపేంద్ర గౌడ్, సత్య గౌడ్,రాము, డ్రైవర్ లింగన్న, మూలే మాన్ నరసింహులు,ఎన్టీఆర్ నగర్ ఆనంద్,వీరేష్, సాయి బాబా,మోదిన్ సాబ్,దాట్ల యూత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు గిరిజనులు హెచ్చరిక..

**దముకులో 1/70. చట్టానికి విరుద్ధంగా గోడౌన్ నిర్మాణంపై ఆగ్రహం.**

**చర్యలు తీసుకోకుంటే మండల రెవెన్యూ కార్యాలయం ముట్టడికి సిద్ధం.**



**అనంతగిరి మండలం. జూన్25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.**అల్లూరి జిల్లా అనంతగిరి మండలం. గిరిజన ప్రాంతాల రక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక చట్టాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గిరిజన సంఘాలు, దముకు గ్రామస్థులు అధికారులను హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల భూ ఆక్రమణలను అడ్డుకునే 'ఎల్టీఆర్ 1/70' చట్టం స్పష్టంగా అమల్లో ఉన్నప్పటికీ.. అధికారులు నోటీసుల పేరుతో కాలయాపన చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో గిరిజనుల హౌసింగ్ కాలనీ కోసం కేటాయించిన అరకు-విశాఖ ప్రధాన రహదారి పక్కన ఉన్న భూమిని నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులకు విక్రయించారని, అక్కడ ప్రస్తుతం నివాస గృహాలకు బదులు వాణిజ్య గోడౌన్ నిర్మిస్తున్నారని. గిరిజనులు గుర్తు చేశారు. రాజ్యాంగంలోని 5వ.షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ భూములు గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లకుండా రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ, పంచాయతీ అధికారులపై ఉందన్నారు. చట్టాలను అపహాస్యం చేస్తూ సాగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకపోతే అనంతగిరి మండల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గిరిజన లబ్ధిదారులు, కార్మిక సంఘాలు, దమ్ముకు గ్రామస్తులు స్పష్టం చేశారు.

# రొట్టెల పండుగకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ఐదు రోజులపాటు రొట్టెల పండుగ
- కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం
- భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం
- 27న గంధ మహోత్సవం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- భక్తులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు
- విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు
- 6 వేల మందికి పైగా సిబ్బందితో పరిశుభ్రతకు పెద్దపీట
- 7 జోన్లుగా దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు
- 1600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- స్వర్ణాల చెరువులో గజ ఈతగాళ్లు, బోట్లతో గస్తీ
- సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా
- 12 పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు
- ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జెసి, మున్సిపల్ కమిషనర్





**నెల్లూరు 25.06.26 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 30 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 26వ తేదీ సంధల్ మాల్, 27న గంధ మహోత్సవం, 28న రొట్టెల పండుగ, 29న తహలీల్ ఫాతేహా, 30న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.

**6000 మంది పారిశుధ్య సిబ్బంది కేటాయింపు**

రొట్టెల పండుగ లో అత్యంత కీలకమైన పారిశుధ్యానికి పెద్ద పీట వేస్తూ దాదాపు 6 వేల మంది సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా కేటాయించారు. దర్గా పరిసర ప్రాంతా ల్లో ఎటువంటి చెత్త కాగితం కనపడకుండా వెంటవెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్రదేశాల్లో మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం స్నానపు గదులను, వాటర్ షవర్‌లను, మరుగుదొడ్లను అధికంగా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ నందన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**భక్తుల భద్రతే మాకు ముఖ్యం అంటున్న పోలీస్ శాఖ**

లక్షలాది భక్తులు విచ్చేసే రొట్టెల పండుగలో భద్రతకు ప్రాధాన్యతనిచ్చి పోలీస్ శాఖ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. పక్క జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూట్ చేసుకొని, సీసీ, డ్రోన్ కెమెరాల డేగ కళ్ళతో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1600 పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. దర్గా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దర్గా ప్రాంతమంతా పోలీస్ కనుసన్నల్లో ఉండే ఏర్పాటు చేశారు.

**విద్యుత్ అంతరాయం లేకుండా పదిప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు**

బారాషహీద్ దర్గా పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందేందుకు నిరంతర విద్యుత్తును అందిస్తామని, ఇందుకుగాను 10 ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఎస్ ఈ రాఘవేంద్రన్ తెలిపారు. సిబ్బందితో షిఫ్ట్ ల వారీగా నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే దర్గా ప్రాంతంలో ఏర్పాటుచేసిన షాపుల వారు తప్పనిసరిగా విద్యుత్ ఎర్త్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**45 మంది గజ ఈతగాళ్ళతో నిరంతరం గస్తీ**

భక్తులు పుణ్య స్నానమాచరించే స్వర్ణాల చెరువు లో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మత్స్యశాఖ అన్ని చర్యలు తీసుకుంది. 15 బోట్లతో షిఫ్ట్ కు 15 మంది చొప్పున గజ ఈతగాళ్ళ తో 3 షిఫ్టుల్లో మొత్తం 45 మందిని నియమించారు. భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మత్స్యశాఖ జేడీ చాంద్ భాషా ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాటు చేశారు. అప్రమత్తంగా అగ్నిమాపక శాఖజిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్...

# రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్లను విడుదల చేసిన రైతు సంఘం నాయకులు.




**బేతంచెర్ల: జూన్ 25(ప్రజా జ్యోతి)**ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర 23 వ మహాసభలు వచ్చే జులై నెల 3,4,5 తేదీలలో ఏలూరులో జరుగ నున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాల నుండి 500 మంది రైతు ప్రతినిధులు, అఖిల భారత రైతు సంఘాల నాయకులు, ఈ మహా సభలకు హాజరవుతారు..ఎపి రైతు సంఘం (ఎఐకెఎస్) బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్లను,ఆ సంఘం కార్యాలయంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.లంక సుబ్బరాయుడు రైతుసంఘం బేతంచెర్ల మండల కార్యదర్శి పి.రామ మోహన్ లు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో దేశంలోనే మొట్ట మొదటి సారిగా, ఆంధ్ర ప్రాంతంలోని ఏలూరులో, 1893 సం.లో రైతు మహాసభ జరిగింది.1996 లో ఆచార్య ఎన్.జి.రంగా,స్వామి సహజా నంద సరస్వతి వంటి రైతాంగ యోధుల ఆధ్వర్యంలో,అఖిల భారత కిసాన్ సభ ( ఎఐకెఎస్ ) ఏర్పడింది.బ్రిటీష్ దోపిడి,అధిక పన్నులకు వ్యతిరేకంగా, అనేక రైతాంగ ఉద్యమాలు సాగాయి.1937-38లో ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు అమరజీవి కొమ్మారెడ్డి సత్య నారాయణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి అమరజీవి చలసాని వాసు దేవ రావుల నాయకత్వంలో, రైతాంగాన్ని చైతన్య పరుస్తూ, ఇచ్చా పురం నుండి మద్రాసు వరకు చారిత్రాత్మక రైతు రక్షణ యాత్ర సాగింది.అమరజీవి ఉద్ధ రాజు రామం నాయకత్వంలో, కాళీ పట్నం జమిందారీ వ్యతిరేక పోరాటంతో పాటు మందస, చల్లపల్లి,మునగాల,పల్నాడు, పెదనందిపాడు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వంటి, పోరాటాలు పెద్ద ఎత్తున సాగాయి. ఫలితంగా జమీందారి, ఈనాం దారి వంటి వ్యవస్థలు రద్దయ్యాయి. రైతాంగం దోపిడి, పీడన నుండి విముక్తులయ్యారు.1954 లో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం,రాష్ట్రం లోని రైతు ఉద్యమాల వేదికగా,అప్పటి నుండి ఇప్పటి వరకు,అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధరల కోసం,నాణ్యమైన విత్తనాలు,ఎరువుల,పురుగు మందుల కోసం, రైతుల పక్షాన పోరాటాలు చేస్తున్నది. 2026 జులై 3,4,5 వ తేదీలలో, ఏలూరులో జరిగే రాష్ట్ర మహాసభల్లో వ్యవసాయ పారిశ్రామిక,ఉపాధి రంగాలను కాపాడుకునేందుకు తగు నిర్ణయాలు ఉంటాయని, కనుక పెద్దలు,ప్రముఖులు,రైతు శ్రేయోభిలాషులు,అన్ని పంటల రైతాంగం,వర్తక- వాణిజ్య వర్గాలు, వివిధ సంస్థలు,ఉద్యోగులు, వ్యవసాయ సంభంద అన్ని శాఖల అధికారులు,వ్యవసాయ శాస్త్ర వేత్తలు, కవులు, కళాకారులు,రచయితలు ఆందరూ ఈ మహా సభల నిర్వహణకు ఆర్థిక, హార్థిక సహకారం అందించ వలయునని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అంబాపురం రాజేంద్ర,బి.సుమలత,గోర్లగుట్ట మైల వెంకటేశ్వర్లు బేతంచెర్ల జె.బాలాజీ పాల్గొన్నారు.

## పందుల బెడద ఎక్కువైందని ప్రజారోగ్యం క్షీణిస్తుందంటూ ఎంపీడీవో సూర్యనారాయణ కు ఫిర్యాదు..




**కంబదూరు జూన్ 25:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో పందుల బెడద ఎక్కువైందని ,దీంతో ప్రజారోగ్యం క్షీణిస్తుందంటూ , కనుక పందుల సంచరణను నివారించాలని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీప కాలనీవాసులు గురువారం ఎంపిడిఓ సూర్య నారాయణ కు పిర్యాదు చేశారు. ఈ మేరకు కంబదూరు మండల తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ పెద్దన్న కు వినతి పత్రాన్ని సమర్పించారు. పందుల పెంపకం దారులకు పలుమార్లు చెప్పినా కూడా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాటి వల్ల కాలనీ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని నిన్నటి రోజున ఆ కాలనీ నందు నివాసముంటున్న బ్రెడ్ భాషా సాబ్, ఇంటిలోకి పంది ప్రవేశించి ఇంటిలోని నిత్యవసర సరుకులు, ఇతర సామాన్లను, చిందర, బంధర చేసి ఇంటిలోని పిల్లలు, మహిళలు, భయ్యా ఆందోళనకు గురయ్యారని వారు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై పందుల పెంపకం దారులకు తెలపగా ఇవి మా కుటుంబానికి చెందినవి కావని మరో కుటుంబానికి చెందినవని చివరకు అది అడవి పంది అని చెబుతున్నారని ఆ కాలనీవాసులు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎంపిడిఓ సంభందిత పందుల కాపరులను పిలిపించి, వీధులలో తిరగనీయకుండా ,నివారణ కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రెడ్ సికిందర్, యంగ్ ఇండియా భాష, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మహబూబ్ బాషా, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో సందడి చేసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (ప్రజాజ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండలం, ఇటుకులపాడు గ్రామంలో నిర్వహించిన మొహరం వేడుకల్లో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొహరం పండుగ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ముస్లిం సోదరులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పీర్ల దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని మతాలు శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంలో ఇటువంటి పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు ప్రజలంతా మత సామరస్యంతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఉత్తమ క్లస్టర్ ఇంచార్జ్ గా ప్రతిభ కనబరిచిన అల్లూరి వెంకటపతి రాజుని ప్రత్యేకంగా గుర్తించి అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**కౌతాళం జూన్ 25 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం మాధవరం గ్రామంలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశంలో కౌతాళం మండలం క్లస్టర్ - 3 పరిధిలోని ప్రజా సంక్షేమం, పార్టీ కార్యక్రమలు మరియు క్లస్టర్ స్థాయి సమావేశల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన క్లస్టర్ 3 ఇంచార్జ్ అల్లూరి వెంకటపతి రాజుని ప్రత్యేకంగా గుర్తించి అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అల్లూరి వెంకటపతి రాజు మాట్లాడుతూ మా ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ కి కృతజ్ఞతలు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్, కౌతాళం మండల పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు మా క్లస్టర్ పరిధిలోని యూనిట్,బూత్ ఇన్చార్జి లు,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు సహాయ సహకారాలతో సాధ్యమైందని తెలియజేస్తూ రాష్ట్రంలోని అక్షరాస్యతలో పూర్తిగా వెనకబడిన కర్నూలు జిల్లాలో మంత్రాలయం నియోజకవర్గనికి ఈరోజు బాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎ. ఎం.సి డైరెక్టర్ పదవిని తిరస్కరించిన కొంచాడ చిన్నంనాయుడు

- గతంలో తనకి ఎ.ఎం.సి వైఎస్ చైర్మెన్ పదవి అప్పగిస్తా అని హామీ
- ఇచ్చిన మాట తప్పారంటూ చిన్నం నాయుడి ఆరోపణ
- పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి పనిచేస్తా అని స్పష్టం



**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాల వలస నియోజకవర్గంలో ఇటీవల ప్రకటించిన ఎ.ఎం.సి.జాబితా పై పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొంచాడ చిన్నం నాయుడు స్పందించారు. కమిటీ జాబితాలో తన భార్య పేరును డైరెక్టర్ పదవికి ప్రకటించిన విషయం తన దృష్టికి వచ్చిందని , అయితే ఆ పదవిని స్వీకరించే ఉద్దేశ్యం తనకి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే గత కొన్ని రోజుల క్రితమే సంబంధిత పార్టీ నాయకత్వానికి ,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ కు డైరెక్టర్ పదవి తమకు వద్దని చెప్పడం జరిగిందన్నారు. తనకు వైస్ చైర్మన్ పదవి ఇస్తానని చెప్పి తన భార్య పేరును గతంలో తీసుకుని తొలగించినప్పటికీ ,అనంతరం అదే పేరును డైరెక్టర్ గా ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ పదవిని అధికారికంగా తిరస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను నమ్మి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. వ్యక్తిగత స్వార్థ రాజకీయాలు చేసే నాయకుల కోసం కాకుండా ,ప్రజా సేవ ,పార్టీ అభివృద్ధికి మాత్రమే తన రాజకీయ ప్రయాణం కొనసాగుతుందన్నారు.

## ఏఎస్ఐ గోపాలుకు ఎస్సైగా ప్రమోషన్,



**డోన్(ప్రజాజ్యోతి) జూన్ 25** నంద్యాల జిల్లాడోన్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పానుగంటి గోపాలుకు ఎస్సైగా పదోన్నతిని కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## చింతకొమ్మదిన్నె మండలంలో జూట్ బ్యాగుల కుట్టు శిక్షణ ప్రారంభం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ జూన్ 25**చింతకొమ్మదిన్నె మండలంలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ( ఆర్ ఎస్ ఈ టి ఐ ) ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల కుట్టుపై శిక్షణ కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ మరియు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజు ప్రారంభించారు.ఈ శిక్షణలో లక్కిరెడ్డిపల్లి, కోలుములపల్లి గ్రామాలకు చెందిన 35 మంది డ్వాక్రా సంఘాల మహిళా సభ్యులు పాల్గొంటున్నారు. ప్రతి మహిళ ఒక స్వయం ఉపాధి వ్యాపారవేత్త (వ్యవస్థాపకుడు)గా ఎదగాలనే లక్ష్యంతో ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.14 రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. జూట్ బ్యాగుల తయారీపై ప్రాయోగిక మరియు సాంకేతిక అంశాలను మహిళలకు బోధించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఈ టి ఐ కోర్సు డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వెలుగు సీసీలు గంగులయ్య, చంద్రయుడు, వీఓఏలు దర్బారున్నిషా, భారతి తదితరులు పాల్గొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ శిక్షణ దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పొంచి ఉన్న ప్రమాదం నీట మునిగి పోబోతున్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్..



**ప్రజా జ్యోతి )రాజుపాలెం,**మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వెళ్లే మార్గం మధ్యలో ఒక పెద్ద ట్రాన్స్ఫార్మర్11/2006 నిర్మించటం జరిగింది ఆ ట్రాన్స్ఫారం లైన్ రాజుపాలెం నుండి బ్రాహ్మణపల్లి నాగవరం ఇటువైపు ఇన్ని మెట్ల వరకు సరపర అవుతున్న ట్రాన్స్ఫార్మర్ పెద్ద ప్రమాదానికి గురి కాబోతున్నట్లు అటు వెళ్తున్న ప్రజలు రాజుపాలెం నుండి బ్రాహ్మణపల్లి వెళ్లే ప్రయాణికులు ఆ ప్రాంతంలో పంట పొలాలు పండించే రైతులు సమాచారం ప్రజా జ్యోతి వార్తకుతెలియజేశారు ముఖ్యంగా ఆ ట్రాన్స్ఫారం కింద పంట పొలాలకు ప్రవహించే చిన్న కాలువ ట్రాన్స్ఫార్మర్ పై ఎత్తున కుడివైపున బ్రాహ్మణపల్లి మొక్కపాడు నాగవరం వెళ్లే మార్గం మధ్యలో ఇటువంటి ట్రాన్స్ఫార్మర్ ఈ విధంగా పాడై పోవడం ప్రమాదకరమని అక్కడ రైతులు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు మరియు ముఖ్యంగా ఈ మార్గంలో చిన్న పిల్లలు స్కూల్ బస్సులు ప్రతిరోజు వెళుతున్నాయి ఏ టైంలో ఏమి జరుగుతుందోనని వారి తల్లిదండ్రులు చాలా భయపడుతున్నారు అసలే వర్షాకాలం కురుస్తున్న వానలకు ఆ ట్రాన్స్ఫార్మర్ కు కట్టిన సిమెంట్ గోడలు పూర్తిగా పాడైపోయి ఎప్పుడు కూలిపోదు తెలియని పరిస్థితిలో ఉండడంతో చాలా భయంకరంగా ఉంది ఇకనైనా జిల్లా స్థాయి విద్యుత్ అధికారులు దాన్ని పరిశీలించి దాన్ని పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాలని అక్కడ పంట పొలాలు వేస్తున్న రైతులు అటువైపు ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు స్కూలు పిల్లలు తల్లిదండ్రులు ఆ పనిని త్వరగా చేయవలసిందిగా జిల్లాస్థాయి అధికారులను కోరుతున్నారు

## తులసిపాకలో పోలీసుల అవగాహన సదస్సు గంజాయి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన




**మోతుగూడెం, జూన్ 25: ప్రజా జ్యోతి** చదలవాడ పంచాయతీ పరిధిలోని తులసిపాక గ్రామంలో చింతూరు మండల సబ్-ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ నస్సిర్ హుసైన్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొంటూ యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించిన ఎస్ఐ, పండుగల పేరుతో రోడ్లకు అడ్డంగా నిలబడి వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. మహిళల భద్రత, రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని కోరారు.సైబర్ నేరాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని పేర్కొంటూ, అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ తెలియజేయరాదని హెచ్చరించారు.గ్రామస్థులకు భద్రత, రహదారి నియమాలు, మహిళా రక్షణ, సైబర్ భద్రత అంశాలపై సమగ్ర అవగాహన కల్పించిన ఈ సమావేశం ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఉపయోగపడిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# రైతులు, మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...!!







### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు...!!

**జి.కొండూరు :( జూన్ 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గురువారం మైలవరంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి పోల్కొన్నారు. అలాగే రైతులకు,డ్వాక్రా మహిళలకు రుణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ..రైతులు, మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.అలాగే రైతులకు ఖరీఫ్ సీజన్లో పంట రుణాలు అందించడం ద్వారా వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొత్తం రూ.21.31 కోట్ల రుణాలు పంపిణీ చేయగా, అందులో మైలవరం బ్రాంచ్‌కు రూ.11.93 కోట్లు, జి.కొండూరు బ్రాంచ్‌కు రూ.4.51 కోట్లు, ఇబ్రహీంపట్నం బ్రాంచ్‌కు రూ.3.50 కోట్లు, కొత్తూరు తాడేపల్లి బ్రాంచ్‌కు రూ.0.62 కోట్లు, భవానిపురం బ్రాంచ్‌కు రూ.0.75 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.రైతులు సకాలంలో రుణాలను వినియోగించి వ్యవసాయోత్పత్తిని పెంచుకోవాలని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహకారం అందించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుందని తెలిపారు.సహకార రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు మరియు మహిళలకు అవసరమైన ప్రతి విధమైన సహకారం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.మైలవరం నియోజకవర్గ పరిధిలోని 5 బ్రాంచీల ద్వారా మొత్తం 28 సొసైటీలకు రుణాలు మంజూరు చేశారు. వీటిలో 27 సంఘాలు లాభాల్లో ఉన్నాయని,మైలవరం నియోజకవర్గ పరిధిలోని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీబీ) వివిధ బ్రాంచీలలో 2026 మే 31 నాటికి మొత్తం రూ.319.59 కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు.అలాగే ఇబ్రహీంపట్నం బ్రాంచ్‌లో రూ.100.39 కోట్ల డిపాజిట్లు, మైలవరం బ్రాంచ్‌లో రూ.85.62 కోట్లు, జి.కొండూరు బ్రాంచ్‌లో రూ.67.52 కోట్లు, భవానీపురం బ్రాంచ్‌లో రూ.50.96 కోట్లు డిపాజిట్లు, కొత్తూరు తాడేపల్లి బ్రాంచ్‌లో రూ.15.10 కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు. మైలవరం నియోజకవర్గంలోని ఐదు ప్రధాన బ్రాంచీల ద్వారా మొత్తం రూ.723.25 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఇందులో మైలవరం బ్రాంచ్ రూ.249.04 కోట్ల రుణాలు, జి.కొండూరు బ్రాంచ్ రూ.236.14 కోట్లు, ఇబ్రహీంపట్నం బ్రాంచ్ ద్వారా రూ.156.16 కోట్లు, కొత్తూరు తాడేపల్లి బ్రాంచ్ ద్వారా రూ.46.96 కోట్లు, భవానిపురం బ్రాంచ్ ద్వారా రూ.34.95 కోట్ల రుణాలు పంపిణీ చేశారన్నారు.కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం గారు మాట్లాడుతూ మే 31, 2026 నాటికి కేడీసీసీబీ ద్వారా జిల్లాలో మొత్తం రూ.12,596.92 కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అందులో డిపాజిట్లు రూ.3,981.13 కోట్లు కాగా, రూ.8,615.78 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూటమి కుటుంబ సభ్యులు సహకార శాఖ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు, డ్వాక్రా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండాల స్టాక్ పాయింట్ వన్ లో భారీ ఇసుక కుంభకోణం..!

### అధికారుల తనిఖీల్లో నగ్న సత్యాలు.. ఐదువేల టన్నులకు పైగా ఇసుక మాయం!
### ఏజెన్సీ నిర్వాహకులకు రూ. 50 లక్షలకు పైగా పెనాల్టీ విధింపు?
### కఠిన చర్యలు తప్పవని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి జి. కృష్ణమూర్తి హెచ్చరిక

**ఎటపాక, జూన్ 25 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని గుండాల ఇసుక స్టాక్ యార్డ్‌లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఐదువేల టన్నులకు పైగా ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న ఉదంతాన్ని అధికారులు గురువారం గుట్టురట్టు చేశారు. గుండాల స్టాక్ పాయింట్ వన్ లో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో.. అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం జిల్లా భూగర్భ గనుల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ, సర్వే మరియు సాంకేతిక సిబ్బందితో కూడిన సంయుక్త బృందం గురువారం ఇక్కడ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.

**లెక్క తేలిందిలా.. అంతా మాయం!**

అధికారుల రికార్డుల ప్రకారం.. గుండాల స్టాక్ పాయింట్ వద్ద మొత్తం 81,191 టన్నుల ఇసుక నిల్వలు ఉండాలి. అందులో ఇప్పటివరకు 56,175 టన్నుల ఇసుక రవాణా కాగా, యార్డులో ఇంకా 25,016 టన్నుల ఇసుక నిల్వలు నిల్వ ఉండాల్సి ఉంది. అయితే, అధికారులు క్షేత్రస్థాయిలో టెక్నికల్ సిబ్బందితో కలిసి డిజిటల్ సర్వే నిర్వహించగా కేవలం 20,000 టన్నుల ఇసుక మాత్రమే అక్కడ ఉన్నట్లు తేలింది. రికార్డులకు, క్షేత్రస్థాయి నిల్వలకు పొంతన లేకపోవడంతో.. మిగిలిన 5,016 టన్నుల ఇసుకను గతంలో ఈ స్టాక్ పాయింట్ నిర్వహించిన ఏజెన్సీ నిర్వాహకులే





అక్రమంగా తరలించి, నల్లబజారులో అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

**రూ. 50 లక్షల పెనాల్టీ..!**

ఈ అక్రమ రవాణా బాగోతంపై జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి జి. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇసుకను అక్రమంగా తరలించిన సదరు ఏజెన్సీ నిర్వాహకులకు రూ. 50 లక్షలకు పైగా భారీ పెనాల్టీ విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

**మరిన్ని ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ**

2024 జూలై నుండి ఈ ఏడాది జూన్ 19వ తేదీ వరకు ఈ స్టాక్ పాయింట్ నిర్వహణ సాగింది. అయితే, ఇక్కడ ఉండాల్సిన నిల్వలు మాయమవ్వడమే కాకుండా.. అనుమతించిన పరిమితి కంటే అదనంగా ఇసుకను తవ్వి అక్రమంగా రవాణా చేసినట్లు తమకు మరికొన్ని ఫిర్యాదులు అందాయని మైనింగ్ అధికారి తెలిపారు. ఈ ఫిర్యాదులపై కూడా పూర్తి స్థాయి సాంకేతిక విచారణ జరుపుతున్నామన్నారు.ఇసుక స్టాక్ పాయింట్ వద్ద అధికారికంగా తవ్వకాలు నిలిపివేసిన తేదీ తర్వాత కూడా ఎవరైనా దొంగచాటుగా ఇసుక తవ్వకాలు జరిపినట్లు విచారణలో తేలితే.. ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మైనింగ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన శాఖను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత...!!!










**జి.కొండూరు :( జూన్ 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గురువారం జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీబీ) నూతన శాఖను కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ... "సహకార రంగాన్ని బలోపేతం చేయడం, రైతులు, డ్వాక్రా మహిళలు, చిరు వ్యాపారులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.అలాగే వెల్లటూరు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల చిరకాల కోరిక నేడు నెరవేరింది. ఈ నూతన శాఖ ద్వారా రైతులకు సకాలంలో పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహకారం వేగంగా అందుతుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగానే కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ, "రైతు సంక్షేమమే ధ్యేయంగా కేడీసీసీబీ పనిచేస్తోందని,వెల్లటూరు బ్రాంచి ఏర్పాటుతో ఈ ప్రాంత రైతులకు, మహిళా సంఘాలకు మరింత సౌలభ్యం కలుగుతుందన్నారు.డిపాజిట్ల సేకరణ, రుణాల మంజూరు, రికవరీలో మన బ్యాంకు రాష్ట్రంలోనే ముందంజలో ఉంది" అని తెలిపారు.నూతన శాఖ ద్వారా పంట రుణాలు, డ్వాక్రా రుణాలు, బంగారు రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాలు, డిపాజిట్ పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు వెల్లడించారు. రైతులు పాస్‌బుక్, ఆధార్ కార్డులతో నేరుగా లావాదేవీలు నిర్వహించుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో క్రీడా మైదానం అభివృద్ధి.



**ముత్తుకూరు, జూన్ 25 (ప్రజా జ్యోతి)** పరిశ్రమల సీసా నిధులతో జడ్పీ హైస్కూలు క్రీడా మైదానం అభివృద్ధి చెందింది. దీంతో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బాస్కెట్ బాల్ కోర్టుతోపాటు 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్ నిర్మాణం జరిగింది. స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిధులు మంజూరు చేయించారు. దాదాపు 95 శాతం పూర్తి కావడం జరిగింది. సిమెంట్ బాస్కెట్ బాల్ కోర్ట్ నిర్మాణం పనులు వల్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మోడల్ హై స్కూల్ గా ఉన్న ఈ పాఠశాలలో 470 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్నారు. బాస్కెట్ బాల్ కోర్ట్ నందు ఫైబర్ బోర్డ్ నిర్మాణం జరిగింది. జిల్లా కేంద్రంగా ఉన్న ఎస్ ఎస్ ఏ ఉన్నతాధికారులు పర్యవేక్షణలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. వచ్చే నెల నుంచి రన్నింగ్ ట్రాక్ తో పాటు, బాస్కెట్ బాల్ కోర్ట్ అందుబాటులోకి రానుంది. కూటమి ప్రభుత్వానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన" కరపత్రాలు విడుదల




**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు "మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ వై.ఎర్రి స్వామి అధ్యక్షతన విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి వై. భీమలింగ హాజరై మాట్లాడు తూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవిం చి జులై 7 నాటికి 31 సంవత్సరాలు పూర్తి చేసుకొని 32వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ ఎమ్మార్పీ ఎస్ కి పురిటి గడ్డ అయినటు వంటి ఈదుముడి గ్రామంలో మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రా లలో ఉండబడే మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు హాజరు కాబోతు న్నారు, రాబోవు తరాలకు ఈదుముడి గ్రామం మాదిగల కు ఒక పర్యాటక కేంద్రంగా నిలువబోతుంది జులై 7న ఈదుముడి గ్రామంలో ఒక పండగ వాతావరణం ఏర్పడ బోతోంది కావున ఆంధ్రప్రదేశ్ లో ఉండబడే మాదిగలు, మాదిగ మరియు మాదిగ ఉపకులాల తో పాటు విద్యావంతులు మేధావులు మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బి సంపత్ కుమార్, పట్టణ గౌరవాధ్యక్షు లు పకీరప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ పట్టణ అధికార ప్రతినిధి బండారు గోవిందప్ప మండల ఉపాధ్య క్షులు మల్లేనిపల్లి అశోక్ ధనుంజయ, భాస్కర్, రమేష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి జిల్లా ఐటీ వింగ్ కార్యదర్శి కురువ శివరామ్



**కౌతాళం జూన్ 25 ప్రజా జ్యోతి** మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ జిల్లా ఐటీ వింగ్ సెక్రెటరీ కురువ శివరాం పాల్గొని సర్ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం కుంటనహల్ గ్రామంలో 176,177,178 బూత్ ఓటర్ వెరిఫికేషన్ లో ఇంటి ఇంటికి తిరిగి అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో వైసీపీ నాయకులు సిద్దరామన్న గౌడ్,వైసీపీ బి ఎల్ ఏ లు అయ్యన్న గౌడ్,వలి బాషా,వైసీపీ గ్రామ అధ్యక్షుడు కురువ మల్లికార్జున,గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు కురువ ఎర్రప్ప,యూత్ వింగ్ సెక్రెటరీ కురువ మంజునాథ్,చాకలి గుర్రాజు,సచివాలయం సిబ్బంది,తలారీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేటినుండి పెద్దపీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు

**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి జూన్ 25** బ్రహ్మంగారి మఠం మండలంలోని సోమిరెడ్డిపల్లి గ్రామంలో మొహరం సందర్భంగా పెద్దపీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం అయ్యాయి మొదటిరోజు స్వాముల వారిని పీఠంపై నిలుపుట, చిన్న సరికేషు అలాగే గ్రామోత్సవం కూడా నిర్వహించారు.నాలుగు రోజులపాటు ఈ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని సోమిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది.




# ఇసుక వివాదంపై స్పందించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్..!!

### దాములూరులో ఇసుక తవ్వకాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు: వసంత..!!
### అనుమతులు పొందిన వ్యక్తే ఇసుక తవ్వకాలు జరుపుతున్నాడు: ఎమ్మెల్యే వసంత
### జోగి రమేష్ ఆరోపణల్లో వాస్తవం లేదు....!!
### ప్రతి విషయానికి నా పేరును వాడటం అతనికి ఆనవాయితీగా మారింది..ఎమ్మెల్యే వసంత..!!

**జి.కొండూరు :( జూన్ 25,ప్రజా జ్యోతి బ్యూరో** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్,జోగి రమేష్ చేస్తున్న ఇసుక వివాదంపై స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే వసంత మీడియా ద్వారా తెలుపుతూ....దాములూరులో ప్రభుత్వ అనుమతితోనే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని,దాములూరులో ఇసుక తవ్వకాలతో నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అనుమతులు పొందిన వ్యక్తే ఇసుక తవ్వకాలు జరుపుతున్నాడని,జోగి రమేష్ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అలాగే ప్రతి విషయానికి నా పేరును వాడటం అతనికి ఆనవాయితీగా మారిందన్నారు. తవ్వకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారని, ఇసుక, మట్టి, గ్రావెల్ క్వారీల నిర్వహకుల వద్ద వీళ్ళు డబ్బులు డిమాండ్ చేశారన్నారు.డబ్బులు ఇవ్వలేదు కాబట్టే చెడ్డీ గ్యాంగ్ అల్లర్లు చేస్తోందని ఎమ్మెల్యే వసంత తెలిపారు. చట్టబద్ధంగా అనుమతి పొంది, నిబంధనల ప్రకారం క్వారీయింగ్ చేసుకోండి.కానీ బ్లాక్ మెయిలర్స్ బెదిరింపులకు ఎవ్వరూ అదరవద్దు, బెదరవద్దన్నారు.అనుమతి ప్రకారం తవ్వుకోండి, నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని,ఇందులో ఎవ్వరికీ మినహాయింపు లేవని



ఎమ్మెల్యే వసంత తెలిపారు.క్వారీల నిర్వాహకులు నన్ను కలవాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించి అనుమతి పొందండి.అతను వెధవ వాగుడు వాగుతున్నాడన్నారు. బూడిదను మద్రాసు కంపెనీ వాళ్ళు టెండర్ ప్రకారం తరలిస్తున్నారని,అతడి ఆరోపణలలో రాజకీయ ఉద్దేశ్యం తప్ప మరేం లేదని ఎమ్మెల్యే వసంత తెలిపారు.

# అప్పరాజుపల్లెలో "కేత్ బచావో అభియాన్" ర్యాలీ నిర్వహణ






**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్.** సి.కె. దిన్నె మండల పరిధిలోని అప్పరాజుపల్లె గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం మరియు ఏరువాక కేంద్రం, ఊటుకూరు సంయుక్త ఆధ్వర్యంలో "కేత్ బచావో అభియాన్" అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డా. జి. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ, విచక్షణారహితంగా రసాయన ఎరువుల వినియోగం వల్ల భూకాలుష్యం పెరిగి నేల సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని, అలాగే జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల ఎరువు, వానపాముల ఎరువుల వంటి సేంద్రియ ఎరువులను ఉపయోగించడం ద్వారా భూమి ఆరోగ్యం, పర్యావరణం మరియు మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.సామాజిక విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త డా. ఎస్. ప్రశాంతి మాట్లాడుతూ, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూసమతుల్యత దెబ్బతిని పంట ఉత్పాదకత తగ్గిపోతుందని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయంలో జీవన ఎరువుల వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో నేల సారాన్ని పెంచుకోవచ్చని రైతులకు వివరించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. కృష్ణప్రియ మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని, యూరియాను సిఫారసు చేసిన దశల్లో మాత్రమే వేయాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దుక్కిలో వినియోగించడం ద్వారా పంట ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.అనంతరం నిర్వహించిన ర్యాలీలో శాస్త్రవేత్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో అవగాహన కల్పించారు. "కేత్ బచావో అభియాన్" లక్ష్యాలు, భూసార పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా. కె. సునీల్ కుమార్, డా. వి. మాధురి, డా. పి. శ్రీవల్లి, కేవీకే శాస్త్రవేత్తలు డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. ఎస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి, ఆర్. గిరీష్ కుమార్, యువ నిపుణులు, గ్రామ వ్యవసాయ సహాయకుడు సురేష్, మూడు కార్యాలయాల సిబ్బంది, గ్రామానికి చెందిన 100 మందికి పైగా రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు రక్షణ కల్పించడంలో ఘోర వైఫల్యం చెందింది:బి.సురేష్

### దళిత క్రాంతి కుమార్ ఆత్మహత్య మీద విచారణ జరిపించాలి
### పోలీసుల చర్యలు జీవించే హక్కును హరించడాన్ని వ్యతిరేకించండి

**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** దళిత క్రాంతి కుమార్ ఆత్మహత్య మీద విచారణ జరిపించాలని,పోలీసుల చర్యలు జీవించే హక్కును హరించడాన్ని వ్యతిరేకిస్తూ, ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కావడం జరిగినది. ఈ సమావేశంలో బి.సురేష్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు కుమారుడు క్రాంతి కుమార్ కృష్ణలంక పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు, కానిస్టేబుల్స్ వేధింపులను తట్టుకోలేక విష గులకలను సేవించి సెల్ఫీ వీడియో ద్వారా తన ఆత్మహత్యకు సీఐ వేధింపులే కారణమని తెలుపుతూ మరణించడం జరిగినది. పోలీసుల వేధింపు లు ద్వారా ఒక పౌరుడు తన ప్రాణాలను తీసుకోవడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కృష్ణలంక సీఐ నాగరాజు గాదె సాయి కృష్ణ ను విచారణ పేరుతో తెచ్చి థర్డ్ డిగ్రీ ను ఉపయోగించి లాకప్ డెత్ చేసి శవాన్ని కూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా మాయం చేయడం, కర్నూలు జిల్లా కౌతాళం మండలంలో మాల గంగమ్మ కుమారుడు వీరేంద్ర సంవత్సరం క్రితం కనబడడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో హైకోర్టు ద్వారా పోలీసుల మీద ఒత్తిడి చేయడంతో పోలీ సులు ఫిర్యాదు చేసిన గంగమ్మను




వారి బంధువు దుర్గప్పను విచారణ పేరుతో హింసించడంతో గంగమ్మ మరణించడం దుర్గప్ప కు రక్త గాయాలై ఆసుపత్రి పాలు కావడం పోలీసుల దుర్మార్గపు చర్యలు రాష్ట్రంలో పరాకాష్ట కు చేరుకున్నాయి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు రక్షణ కల్పించడంలో ఘోర వైఫల్యం చెందినదని తెలుపు తున్నాము. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అధికారంలో ఏ పార్టీ ఉంటే వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ అధికార పార్టీ నాయకులకు వ్యతిరేకంగా ఉన్న వారిని పోలీసుల ద్వారా అక్రమ కేసులను బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతున్నది. దీనివల న పోలీస్ ప్రతిష్ట పూర్తిగా మసకబారి ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నది. అందువల్లనే రాష్ట్రంలో పై సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలు జీవించే హక్కు ఆర్టికల్ 21 , సమాన త్వ హక్కు ఆర్టికల్ 14ను పరిరక్షిస్తూ పై సంఘటనలు అన్నిటి మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపిం చి తప్పు చేసిన పోలీసుల మీద క్రిమినల్ కేసులను నమోదు చేస్తూ చట్టం మీద ప్రజలకు విశ్వాసాన్ని కలిగించాలని డిమాండ్ చేస్తున్నాము, పోలీసుల చేతుల్లో నష్టపోయిన కుటుం బాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్ సత్తార్, రామాంజనేయులు, ఆశా బీ, భాషా, వినోద్, భరత్ సాయి, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఉత్తమ యూనిట్ ఇన్చార్జిగా ప్రతిభ కనబరిచిన వల్లూరి నాగేశ్వరరావుని ప్రత్యేకంగా గుర్తించి అభినందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**కౌతాళం జూన్ 25 ప్రజా జ్యోతి** గురువారం రోజున మంత్రాలయం నియోజకవర్గంలోని మాధవరం గ్రామంలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశంలో తన యూనిట్ పరిధిలోని ప్రజా సంక్షేమం,పార్టీ కార్యక్రమాలు మరియు యూనిట్ స్థాయి సమావేశాలు నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన యూనిట్ ఇంచార్జ్ వల్లూరి నాగేశ్వరరావుని ప్రత్యేకంగా గుర్తించి అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మా ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడకి మరియు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డికి,మరియు మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయుడుకి,మరియు సీనియర్ నాయకులకు,తన యూనిట్ పరిధిలోని బూత్ ఇన్చార్జిలకు, గ్రామ్ పార్టీ అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రిపబ్లిక్ డే 2027 పరేడ్‌కు బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల నుంచి నలుగురు విద్యార్థుల ఎంపిక



**కడప జూన్ 25 ప్రజా జ్యోతి** కడప జిల్లా కాజీపేటలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలకు గర్వకారణమైన ఘనత దక్కింది.2027 జనవరి 26న న్యూఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ( రిపబ్లిక్ డే) పరేడ్‌లో పాల్గొనడానికి పాఠశాల ఎన్సీసీ విభాగానికి చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. కడప జిల్లాలో ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పరేడ్‌కు ఎంపిక కావడం విశేషం.పాఠశాలకు 2025లో ఎన్సీసీ విభాగం, ప్రారంభ దశలోనే జాతీయ స్థాయి పరేడ్‌కు నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, క్రమశిక్షణ ఎన్సీసీ శిక్షణ ఫలితంగానే ఈ విజయం సాధ్యమైంది. ఈ ఘనత సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నాను అని అన్నారు.డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని తెలిపారు.ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ, రిపబ్లిక్ డే పరేడ్‌కు మా పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆశిస్తున్నాముఅని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన సమయం ఇది

**విజయవాడ ధర్నా చౌక్ వద్ద 6000వేల మందికి పైగా ఉద్యోగులతో ధర్నా చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు**

**10 నుండి 15 సంవత్సరాలు గడుస్తున్న మా జీవితాలలో మార్పు రావడం లేదు**

**చాలి చాలని జీతాలతో ఉద్యోగం చేయడం కష్టంగా ఉంది**



**కూనవరం జూన్ 25 ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ అండ్ పారామెడికల్ జెఏసి ఆధ్వర్యంలో ఈ నెల తేది 17/6/2026 నా విజయవాడ ధర్నా చౌక్ వద్ద 6000వేల మందికి పైగా ఉద్యోగులతో ధర్నా చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, విజయవాడ ధర్నాలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు 100 శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని , ఈ హెచ్ ఎస్ కార్డు లు ఇవ్వాలని, ట్రాన్స్ఫర్ అవకాశాలు కల్పించాలని పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఇంకా కొన్ని రకాల డిమాండ్స్ తో ధర్నా చేస్తే ఏ ఒక్కటి కూడా నెరవేర్చ డానికి ప్రభుత్వం చొరవచుపకపోవడం దేనికి నిదర్శనం అని ప్రభుత్వాన్ని నిలదీశారు, రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు వేతనాలు సరిపోక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నుండీ స్పందన లేకపోవడం, వాళ్లని పట్టించుకోవడం దేనికి సంకేతమని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ఉద్యోగులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఇంకా ఎవరు పట్టించుకుంటారని ఆవేదనని వ్యక్తం చేశారు, ఈ విధానం ఇలాగే కొనసాగితే కాంట్రాక్ట్ ఉద్యోగుల నుండి తీవ్ర వ్యతిరేకత ప్రభుత్వం మీద వస్తుంది నాలుగు నెలలు ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయి వేతనాలు కూడా ఇవ్వకుండా ఇంత నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరైన విధానం కాదు వచ్చే నెలలోపు కొన్ని సమస్యల మీద అయిన ప్రభుత్వం స్పందన లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు పిలుపునిచ్చారు

# సరస్వతి విద్యా మందిరం పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** స్థానిక గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి సరస్వతి విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో టీసీలు ఇవ్వడం కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 3 వేల రూపాయలు డిమాండ్ చేస్తా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ మరియు ఎన్ ఎస్ యు ఐ నియోజవర్గ అధ్యక్షు లు అక్షయ్ ఎందు కోసమని మీరు విద్యార్థుల తల్లిదండ్రు ల నుంచి టీసీల కోసం మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని వెళ్లి సరస్వతి విద్యా మందిరం హెచ్ఎం అనంతలక్ష్మి ను అడగగా వారు నిర్లక్ష్యంగా మీకు ఎందుకు చెప్పాలి అని సమాధానం చెప్పడం జరిగింది. టీసీలు ఇవ్వమని హెచ్ఎం ని అడగగా మీరు పాఠశాల అభివృద్ధి కోసం మూడు వేల రూపాయలు ఇస్తేనే మీకు టీసీలు మంజూ రు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి పరిస్థి తి గుంతకల్లు పట్టణం సరస్వ తి విద్యా మందిరం పాఠశాల లో ఉంది వెంటనే విద్యార్థి సంఘ నాయకులు జోక్యం చేసుకొని విద్యాహక్కు చట్టం ప్రకారం టీ.సీ లు ఇవ్వడానికి మీరు ఎటువంటి డబ్బులు వసూలు చేయకూడదని వారితో వాగ్వాదానికి దిగడం తో సరస్వతీ విద్యా మందిరం యాజమాన్యం విద్యార్థులకు టీ.సీ లు మంజూరు చేయడం జరిగింది ఇలాంటి పాఠశాల లు గుంతకల్లు పట్టణంలో ఇలాంటి సమస్యలు ఎక్కడ అవలంబించినా విద్యార్థి సంఘ నాయకులుగా విద్యార్థుల పక్షాన విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన నిలబడి పోరాడడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ఉన్నాము వెంటనే సరస్వతి విద్యా మందిరం పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకొ ని విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు తగు న్యాయం చేయాలని స్థానిక విద్యాశాఖ అధికారుల ను మేము కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శివ సమీర్ మధుచంద్ర లలిత్ వంశీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ లో "పందులు బాబోయ్ పందులు"...!!

**పందులు గురించి ఎన్ని కథనాలు వచ్చిన...**

**పట్టించుకోని అధికారులు...!!!**

**పందుల బెడద నుంచి కాపాడండి మహా ప్రభో..!!**

**అంటున్న 7వ వార్డు నివాసితులు..!!**

**సంబంధిత అధికారులకు విన్నపం..!!**

**జి.కొండూరు:( జూన్ 25,(ప్రజా జ్యోతి బ్యూరో):** జి.కొండూరు గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లే 7 వార్డ్ దారిలో పందులు విచ్చలవిడిగా.... స్వైరవిహారం చేస్తున్నాయి.నివాస ప్రాంతాల్లో, ప్రధాన రహదారులపై పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ చిన్న పిల్లలపై దాడులకు పాల్పడుతున్నాయి. కాళీ స్థలంలో పేరుకుపోయిన మురుగు నీరు-చెత్త వలన పందుల చేరడంతో దుర్వాసన వెలువడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల కారణంగా దోమలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని, వీటివలన సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పందుల వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు కలరా, స్వైన్ ఫ్లూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం వుంటుందని,పందులు ఇళ్లలోకి చొరబడి పిల్లలను గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చే-వెళ్లే వారు రోగులను పందులు ఇబ్బంది పెడుతున్నాయని,జి. కొండూరు హైస్కూల్ రోడ్ లో ఉన్న పందులు పెంపకం దారులు దగ్గర పందులు పెంచుకోకుండా 7 వార్డ్ కాలి స్థలం లో వదిలేసారని, ఈ విషయమై ఉన్నత అధికారులుకు చెప్పిన గతంలో స్పందించలేదని, అలాగే పేపర్‌లో పలు కథనాలు వచ్చిన అధికారులు స్పందించలేదని, దయచేసి ఇప్పటికైనా ఈ పందుల బెడద నుంచి మమ్మల్ని కాపాడాలని స్థానిక నాయకులకు, సంబంధించిన అధికారులకు తెలియచేసుకుంటున్నామని 7 వార్డ్ నివాసితులు ఆవేదన వ్యక్తపరిచారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- వర్షపు నీరు నిల్వతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు డ్రెయిన్ నిర్మాణ పనులను నెలరోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు
- సమస్య తీవ్రతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు
- సానుకూలంగా స్పందించి , క్షేత్రస్థాయి లో పరిశీలన చేసిన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు
- దీర్ఘకాలంగా ఉన్న పట్టాల సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు త్వరలోనే శాశ్వత పట్టాలు మంజూరు చేస్తా
- రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించే దిశగా కృషి చేస్తా : ఎమ్మెల్యే బోండా ఉమా





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. న్యూ రాజరాజేశ్వరీ పేట సుబ్బరాజు నగర్ అరుణోదయ నగర్ ప్రాంతాల్లో సుమారు 150 మీటర్ల మేర డ్రెయిన్ నిర్మాణం పూర్తికాకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు దృష్టికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు తీసుకువెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి సమస్య తీవ్రతను గుర్తించిన మేలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ,డ్రెయిన్ నిర్మాణ పనులను నెలరోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా సుబ్బరాజు నగర్, అరుణోదయ నగర్, ప్రాంతంలో దీర్ఘకాలంగా ఉన్న పట్టాల సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే ఆ ప్రాంత ప్రజలకు శాశ్వత పట్టాలు మంజూరు చేసి, రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కబీర్, ఎరుబోతు కనక రావు, ఆళ్ల రామారావు,తిరుపతి, రాజు, నాంబాక శివ, ఉపేంద్ర, రాణి, లీల, డివిజన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# క్యాడర్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

**ప్రజాజ్యోతి రిపోర్టర్:-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో క్యాడర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు ఎమ్మెల్యే ఎంజీఆర్ గురువారం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే





భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు. "ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణతో పాటు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలి**

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ**




**మదనపల్లె జూన్ 25 ప్రజా జ్యోతి** దేశ సంపదగా, తెలుగు ప్రజల ఆత్మగౌరవ చిహ్నంగా నిలిచిన విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించ కూడదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సమితి సమావేశం తిరుమల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం, దానిని బలహీనపరిచి ప్రైవేటీకరణకు ప్రయత్నించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకొని వారి ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. కార్మికుల శ్రమతో అభివృద్ధి చెందిన పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు ప్రజా ప్రయోజనాలకు, కార్మికుల హక్కులకు తీవ్రంగా విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక లాంటివని, వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే చర్యలను నిలిపివేసి, ఆర్టీసీ యాజమాన్యమే నేరుగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బస్టాండ్ల ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకొని ప్రజా రవాణా వ్యవస్థను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు అనిశ్చిత జీవితాలు గడుపుతున్నారని పేర్కొంటూ, హైకోర్టు తీర్పు ప్రకారం అర్హులైన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా పథకాలు అమలు చేయాలని కోరారు. మదనపల్లి ని జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. స్థానిక ప్రజలకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు, రైతులకు అనుబంధ పరిశ్రమలు, కార్మికులకు జీవనోపాధి అవకాశాలు కల్పించేలా సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. మదనపల్లి పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, పాల మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా,గుంగులప్ప, భాస్కర్ మస్తాన్,ఆంజినేయులు, లక్ష్మి పార్వతి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా లాల్‌స్వామీ ఊరేగింపు





మాజీ ఎమ్మెల్సీ ని సన్మానిస్తున్న చక్రం....

**చాగలమర్రి , జూన్ 25( ప్రజాజ్యోతి న్యూస్ )** ;చాగలమర్రి గ్రామంలో మొహర్రం వేడుకల సందర్భంగా గురువారం రాత్రి ప్రధాన పీరు లాల్‌స్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ధివిటిల మధ్య లాల్స్వామిని పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, మహిళలు తరలివచ్చి లాల్ స్వామికి ప్రత్యేక ఫాతెహాలు చేశారు. చావిడి ముందు అగ్ని గుండం చుట్టూ లాల్ స్వామిని తిప్పి ఊరేగింపు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా డీఎస్పీ పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఫాతెహాలు చేసిన మాజీ ఎమ్మెల్సీ గంగుల చాగలమర్రి గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా చిన్నమకానం వీధిలో కొలువుదీరిన ప్రధాన పీర్లకు మాజీ ఎమ్మెల్సీ గురువారం రాత్రి ప్రత్యేక పాతెహాలు చేశారు. గంగుల చాగలమర్రికి రాగానే వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం వీధుల గుండా లాల్‌స్వామీ మకానం వద్దకు వెళ్లి లాల్స్వామికి ఫాతెహాలు చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కమిటీ అధ్యక్షులు చక్రం సంస్థల అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్, సభ్యులు శాలువ, పూలమాలలతో సన్మానించారు. అలాగే ఆళ్ళగడ్డ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కూడా లాల్‌స్వామీకి ప్రత్యేక పాతేఃహాలు చేసారు. గ్రామానికి విచ్చేసిన టిడిపి నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా లాల్‌స్వామీ వద్దకు చేరుకుని ప్రత్యేక పాతేఃహాలు చేసారు. భూమాను కమీటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

రైతులకు రైతన్న మీకోసం కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం ...........








**చాగలమర్రి , జూన్ 25( ప్రజాజ్యోతి న్యూస్ )** ; రైతులుప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం లాభదాయకమని నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా తక్కువ పెట్టుబడితో మంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు తెలియజేసారు. మండలంలోని పెద్దవంగలి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రభుత్వం రైతుల అభివృద్ధి కొరకు సబ్సిడీ ద్వారా బిందు మరియు తుంపర సేద్య పరికరాలు అందించడం, వ్యవసాయ పనిముట్లు, ఏ. పి. ఏ. ఐ. ఎం.ఎస్ ఆప్ ద్వారా రైతులకు పంటకు శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు ఎరువుల పంపిణీ, రైతు విశిష్ట సంఖ్య నమోదు, ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తక్కువ నీటితో పండే పంటలు సాగు చేసుకోవడం, సూక్ష్మ నీటి సాగు పద్ధతులు పాటించడం, వర్షపు నీటిని నిల్వచేసుకోవడానికి ఫార్మ్ పాండ్ లను ఏర్పరచుకోవడం వంటి వివిధ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం పి.ఎం.డి.ఎస్ క్రింద పెద్దవంగలి గ్రామానికి చెందిన వెంకట రామయ్య గారి పొలంలో 30 రకాల విత్తనాలు కలిపి చల్లారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతుబజారు వేగవంతంగా మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి.ఎమ్మెల్యే ఎంజీఆర్.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో రైతు బజార్ పనులు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు రైతు బజార్లు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈరోజు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో రైతు బజార్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు, వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేశారు. అలాగే పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు కొత్త రైతు బజార్లను మంజూరు చేయాలని మంత్రివర్యులకు కోరారు. అలాగే నియోజకవర్గం స్థాయిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేయాలని ఆహ్వానించిన పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.



## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాస్వామ్యం కావాలి...

కాట్రేనికోన మండల ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన 28.06.2026 న నిర్వహించ బోయే పోలియో ఆదివారం ను జయప్రదం చేయాలని ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకి భరోసా అని ఈ సందర్భంగా తెలిపారు. గురువారం కాట్రేనికోన, పల్లంకుర్రు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఏ ఎన్ ఎమ్, అంగన్వాడీ ఆశా కార్యకర్తలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు అందరికీ ఆదివారం నాడు నిర్వహించబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరు కంకణబద్ధులు కావాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ హితవుపలికారు. 28న నిర్వహించ బోయే పోలియో శిబిరాల యందు అంగన్వాడీ, ఏ ఎన్ ఎమ్, ఆశా కార్యకర్తలు పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా పని చేయాలని, అలసత్వం వహించరాదని ఎంపీడీఓ ఆదేశించారు. కార్యక్రమంలో కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఎమ్ లిఖిత,మలేరియా సబ్ యూనిట్ అధికారి కె రామ్మోహన్ రావు, సూపర్ వైసర్ జె వి రమణమ్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ జి రామశేషులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పండ్ల మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు..



**కంబదూరు జూన్ 25:(ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ ఖాన్**,కంబదూరు మండలం లోని తిమ్మాపురం క్లస్టర్ పరిధిలో గల ఓబుగానిపల్లి గ్రామంలో మాల లక్ష్మక్క అనే మహిళా రైతుకు చెందిన 2 ఎకరాల పొలం నందు ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పండ్ల మొక్కలను కళ్యాణదుర్గం క్లస్టర్ ఏపీడిఓ రాజారావు, స్థానిక ఎంపిడిఓ సూర్యనారాయణ, ఏ పీ ఓ శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువుకు నిలయం అయిన ఈ ప్రాంతపు రైతులను ప్రత్యామ్నాయం గా ఆదుకోవడానికోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని రైతులకు సూచించారు. మూడు సంవత్సరాల పాటు ఆ మొక్కల పెంపకం కోసం, రైతు ఖాతాకు డబ్బులను నేరుగా ప్రభుత్వం జమ చేస్తుందని రైతులకు వివరించారు..మొక్కలను చనిపోకుండా కాపాడుకుంటే, రైతుకు ఆర్థిక వనరుగా మారుతూ, వర్షం ను ఆకర్షిస్తుందని ఆ గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం కల్పిస్తామని వారు చెప్పారు.


## రోడ్లపై గుంతలు లేకుండా చర్యలు: ఎంపీడీవో బి రాజేశ్వరరావు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలోని వివిధ శాఖలకు చెందిన రోడ్లపై గుంతలు లేకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు సత్వర పరిష్కారం చూపుతామని కాట్రేనికోన ఎంపీడీవో బి రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నడవపల్లి రోడ్డులో గుంతలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఉ స్థానికులు ఎంపీడీవోకు తెలిపారు. ఆయా గుంతల్లో నిలిచిపోయిన నీటిని జేసీబీ సహాయంతో తరలించారు. నడవపల్లి రోడ్డు పంచాయతీ రాజ్ పరిధిలోకి వస్తుంది కనుక సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టేలా కార్యాచరణ చేపడతామని ఎంపీడీఓ తెలిపారు.

## మంచి కార్యకర్తను కోల్పోయాం

**– అండగా ఉంటాం : గంగుల నివాళులర్పిస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి.........**



**చాగలమర్రి , జూన్ 25( ప్రజాజ్యోతి న్యూస్ )** ; మండలం లోని మల్లెవేముల గ్రామానికి చెందిన గంగుల అభిమాని, వైసీపీ కార్యకర్త ఈదుల శివ కుమార్ రెడ్డి (32) అకాల మరణం పార్టీకి తీరని లోటని మాజీ శాసనమండలి సభ్యులు, వైఎస్ఆర్సిపి కర్నూలు పార్లమెంటరీ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన శివకుమార్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల గ్రామానికి చేరుకొని శివ కుమార్ రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలిపి అండగా ఉంటామని హామి ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరువెంకటరమణ ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, స్వామి రెడ్డి,ఈదుల మల్లారెడ్డి, జ్యోతిశ్వర రెడ్డి, బాబుల్ రెడ్డి అంకాల్ రెడ్డి తదితరులున్నారు

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి








## – డీఎస్పీ వివేకానంద

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లాలో ఆమదాలవలస పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వివేకానంద పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత, మహిళలు, విద్యార్థులకు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై కలిగే అనర్థాలు గురించి పోలీసు అధికారులు వివరించారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, మత్తు మాత్రలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రమాదం ఎప్పుడు ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలియదు కాబట్టి ప్రతి ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని అన్నారు. యువత తమ లక్ష్యాల సాధనకు విద్య, క్రీడలు , సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మాదక ద్రవ్యాలు రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు ,ఎస్సై టూ కాంతారావు పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత స్థానికులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలు

**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విదేశాల్లో ఉంటున్న తెలుగు ప్రవాసీయులకు కనీస అవగాహన లేదని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ వెల్లడించింది. వారి ఓటు హక్కును కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని కోరింది. గల్ఫ్ దేశాల్లో ఉన్న దాదాపు 8 నుంచి 10 లక్షల మంది తెలుగు వారిలో అత్యధికులు బ్లూ కాలర్ కార్మికులేనని.. వారికి ఈ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు డిజిటల్ సదస్సులు నిర్వహించాలని సాటా జనరల్ సెక్రటరీ ముజమ్మిల్ షేక్ డిమాండ్ చేశారు.దేశంలోని ఓటర్ల జాబితా సవరించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే తెలంగాణలో ప్రారంభం కానుంది. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే సర్వే పూర్తి కాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసీయులలో ఆందోళనకు కారణమవుతోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ నుంచి చాలా మంది గల్ఫ్ దేశాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో ఉపాధి కోసం వెళ్లిన లక్షలాది మంది తెలుగు ప్రజలకు ఈ ఓటర్ల నమోదు, జాబితా వెరిఫికేషన్ ప్రక్రియపై సరైన సమాచారం లేకపోవడంతో వారు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రవాస తెలుగు వారి రాజకీయ, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చొరవ చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఏపీలో జులై 14వ తేదీ వరకు గడువు విధించగా.. తెలంగాణలో జులై 24వ తేదీ వరకు ఈ సవరణల ప్రక్రియ కొనసాగనుంది. ఈ విషయమై సాటా జనరల్ సెక్రటరీ ముజమ్మిల్ షేక్ మాట్లాడుతూ.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి దాదాపు 8 నుంచి 10 లక్షల మంది ప్రజలు విదేశాల్లో నివసిస్తున్నారని అంచనా వేశారు.




అసలు సాఎఖీ అంటే ఏమిటి? ఎన్నారైలు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలా? వివరాలు అప్‌డేట్ చేయాలా? లేదా అధికారుల నుంచి వచ్చే వెరిఫికేషన్ అభ్యర్థనలకు ఎలా స్పందించాలి? అనే విషయాలపై ఎన్నారైలకు కనీస అవగాహన లేదని ముజమ్మిల్ తెలిపారు. ఈ సమాచార లోపం వల్ల చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందని.. ఇది వారి ఓటు హక్కుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.విదేశాల్లో ఉన్న తెలుగు వారిలో, ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న వారిలో దాదాపు 70 శాతం మంది సాధారణ రోజువారీ కార్మికులేనని ముజమ్మిల్ షేక్ గుర్తుచేశారు. వీరికి టెక్నాలజీపై పట్టు, ఇంటర్నెట్ సౌకర్యాలు చాలా పరిమితంగా ఉంటాయన్నారు. పైగా వీరికి రెండేళ్లకు ఒకసారి మాత్రమే స్వదేశానికి వచ్చేందుకు సెలవులు లభిస్తాయని వివరించారు. కేవలం ఓటరు నమోదు సమస్యలను, వెరిఫికేషన్ ఐడెంటిటీని పరిష్కరించుకోవడం కోసం వారు అంతంత మాత్రమే ఉన్న జీతాలతో వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని అత్యవసరంగా స్వస్థలాలకు ప్రయాణమై రావడం ఎంతమాత్రం సరైంది కాదని అన్నారు.ఈ సమస్యను అధిగమించడానికి సాటా సంస్థ ఆధ్వర్యంలో సౌదీ అరేబియాలోని తెలుగు సంఘాలు, సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రవాసీయులలో స్వచ్ఛందంగా అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో పేర్లు అలాగే కొనసాగేందుకు ఏం చేయాలనే దానిపై ఎన్నారైలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అయితే, కేవలం స్వచ్ఛంద సంస్థల ప్రచారం సరిపోదని ప్రభుత్వాలు అధికారికంగా ప్రత్యేక అధికారులను నియమించి గల్ఫ్, ఇతర విదేశీ తెలుగు కమ్యూనిటీలతో వర్చువల్ సెమినార్లు నిర్వహించాలని సాటా కోరింది. ఆన్‌లైన్ ద్వారానే సులభంగా ఓటరు ప్రక్రియను పూర్తి చేసేలా విధివిధానాలను సులభతరం చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది

# ఇరవై రోజుల్లో వీటి ధరలు 15 శాతం నుంచి 20శాతం

**హైదరాబాద్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా పేద, మధ్య తరగతి వర్గాలపై ఇప్పటికే గ్యాస్, ఇంధన, నిత్యావసర సరకుల ధరల భారం పడింది. వీటి ధరలు పెరగడంతో ఆయా వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయా వర్గాలకు మరో బిగ్ షాక్ తగిలింది. ప్రస్తుతం సన్నబియ్యం ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి.గడిచిన ఇరవై రోజుల్లో వీటి ధరలు ఏకంగా 15 శాతం నుంచి 20శాతం వరకు పెరిగినట్లు వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ రకాలపై ఈ ప్రభావం భారీగా కనిపిస్తోంది. గతంలో కిలో రూ. 46 నుంచి రూ.55 ఉంటే.. ఇప్పుడు స్టీం, రారైస్ తక్కువ రకం, ప్రీమియం క్వాలిటీని బట్టి రూ.55 నుంచి రూ.63 వరకు చేరాయి. పావుకిలో బియ్యం బ్యాగ్ పై సుమారు రూ. 180 నుంచి రూ.200 పెరుగుదల చోటు చేసుకుంది.

### సన్నబియ్యం ధరలు పెరగడానికి ప్రధాన కారణాలివే..

తెలంగాణలో ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఖరీఫ్ లో సాగైన పంట ఉత్పత్తులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు భారీగా వెళ్లాయి. ప్రభుత్వం వద్ద అవసరానికి మించిన సుమారు 10లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలలుగా ఈ ధాన్యం మార్కెట్లోకి రాకపోవటంతో బియ్యం కొరత ఏర్పడింది.



ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లో గతంకంటే సన్నాల సాగు తగ్గినట్లు మిలర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో దిగుబడులు భారీగా తగ్గాయి.

తుంగభద్ర డ్యాంకు మరమ్మతుల కారణంగా కర్ణాటక ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో యాసంగిలో పంటకు విరామం ప్రకటించింది. ఫలితంగా అక్కడి వ్యాపారులు తెలంగాణలోని నిజామాబాద్, బాన్సువాడ, బోధన్, నారాయణపేట, గద్వాల ప్రాంతాల నుంచి పెద్దమొత్తంలో సన్నధాన్యం కొనుగోళ్లు జరిపి ఆ రాష్ట్రంలోని వివిధ నగరాలకు తరలించారు. దీంతో ఇక్కడ సన్నధాన్యం కొరత ఏర్పడింది. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ క్రమంలో మిల్లర్లు పెద్దమొత్తంలో సన్నధాన్యం నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని.. ఫలితంగా సన్న ధాన్యం కొరత ఏర్పడిందని చెబుతున్నారు.

తెలంగాణలో ఐదు లక్షల టన్నుల సన్న ధాన్యం వేలం పూర్తయ్యి ఈ నిల్వలు త్వరగా మార్కెట్లోకి వస్తే ధరలు తగ్గే అవకాశం ఉందని బియ్యం ఎగుమతిదారులు పేర్కొంటున్నారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయండి .......

– జిల్లా నోడల్ అధికారి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారి ..........




**చాగలమర్రి , జూన్ 25( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంచార చికిత్సలను జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. చాగలమర్రి పట్టణంలోని పిహెచ్‌సి సమావేశ భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో పోలియో చుక్కలు వేసేందుకు 32 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలోని 5,556 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అందుకు 64 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 28న కేంద్రాల్లో, 29 30వ తేదీల్లో సిబ్బంది ఇంటింటికి తిరిగి మిగిలిన వారికి పోలియో చుక్కలు వేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో వైద్యులు తస్లీమ్ సుల్తానా,ప్రత్యూష,ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు,హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి,సూపర్‌వైజర్ సారమ్మ,హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ఎల్‌టి శ్రీనివాసనాయక్,ఎంఎల్‌హెచ్‌పిలు,ఆరోగ్య,అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా పనితీరును గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన.... క్లస్టర్ ఇంచార్జి అల్లూరి వెంకటపతి రాజు



**కౌతాళం జూన్ 25 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం నందు నందు గల పది క్లస్టర్ల పనితీరు యందు మొదటి స్థానంలో నిలిచి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచే ప్రశంసలు పొందడం చాలా ఆనందాన్ని కలిగించింది ఈ క్రమంలో నన్ను గుర్తించి ఈ బాధ్యత అప్పగించిన మండల సీనియర్ నాయకులు ఉలిగయ్యకి,అన్ని రకాలుగా సహకారం అందించిన ఇంచార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డికి,నా క్లస్టర్ పరిధి అందుగల యూనిట్, బూత్ వివిధ గ్రామ పార్టీ నాయకులకు, నా మిత్రులకు శ్రేయోభిలాషులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మీవల్లే నాకు ఈ గౌరవం దక్కింది అని భావిస్తూ మీ సహకారానికి ఎల్లవేళలా కృతజ్ఞత కలిగి ఉంటానని సదా ప్రజాసేవలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని తెలియజేస్తూ అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు అల్లూరి వెంకటపతి రాజు సహకార పరపతి సంఘం చైర్మన్ కౌతాళం

## అమ్మవారి అన్నప్రసదానికి 10,000రూ/.వీరాళం





**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం లో అన్న ప్రసాదం వితరణ గురించి వైజాగ్ వాస్తవ్యులు కొప్పిశెట్టి చంద్రశేఖర్ కుమారుడు వేదాంత కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా 10,000 విరాళంగా అందజేశారు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ నీలమణి దుర్గా అమ్మవారు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మా కమిటీ సభ్యులు తరపున ఆలయ సిబ్బంది తరపున వేడుకుంటున్నాం.అక్కంద్ర సన్యాసిరావు చైర్మన్ మరియు కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది శ్రీ నీలమణి దుర్గా అమ్మవారు దేవస్థానం పాతపట్నం.


## విద్యా వ్యవస్థను, పరీక్షల విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన కేంద్ర ప్రభుత్వం

**సికింద్రాబాద్ :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను, పరీక్షల విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్ మండిపడ్డారు. ఇటీవల నీట్ పరీక్షకు సంబంధించిన పరీక్ష పత్రాలు లీకైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించడంలో పూర్తి విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు.నీట్ పరీక్ష రద్దవడంతో విద్యార్థులు తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యలకు చేసుకున్నారని ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు కట్టి నేర్చుకున్న విద్య పేపర్ లీకేజీతో పూర్తిగా నీరుగారిపోయిందని అన్నారు.. ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజల్లో విద్యార్థులలో ఎండగడుతున్నట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది వైద్య విద్యార్థులు రాసి నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష పత్రాలు లీక్ అవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు తార్కానమని అన్నారు. ఇటీవల రద్దయిన నీట్ పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 1,32,000 కోట్ల రూపాయలను విద్యార్థుల నుండి తీసుకున్నారని అన్నారు. విద్యార్థుల నుండి పరీక్షలు అన్నీ పద్యంలో తీసుకున్న 1,32,000 కోట్ల డబ్బు దాదాపు 5 రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కు సమానమని చెప్పారు. త్వరలోనే విద్యార్థులతో సమావేశమై నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులకు అన్ని వివరాలు తెలియజేస్తామని అన్నారు.

## గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి:

### అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లావ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీవో భవనాలు, ప్రహరీ, కిచెన్ షెడ్లు వేగవంతం చేసి వెంటనే ఈనెల 30 లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈజీఎస్ పెండింగ్ పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.



## నిజ జీవిత కథతో 'ఇట్స్ లైఫ్ బ్రో'.. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన హీరో నితిన్!

కేఎం అలియాస్ కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టి జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఇట్స్ లైఫ్ బ్రో' ఫస్ట్ లుక్ విడుదలైంది. ప్రామిసింగ్ హీరో నితిన్ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కేఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కృష్ణ మోహన్ సల్లగుండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సోమశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథ, కథనాలతో ఎమోషనల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రూపొందుతోందని దర్శకుడు తెలిపారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ భావోద్వేగ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంటుందని, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టితో పాటు రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, అంబటి శ్రీనివాస్, దేవి ప్రసాద్, కిరీటి, త్రిశూల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే ఇ.రాజయ్య అందించగా, చైతన్య సినిమాటోగ్రఫీ, సాహిత్య సాగర్ సంగీతం, సత్య గిద్దుటూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది.

## డెడ్లీ డాక్టర్‌గా రజనీకాంత్.. 'ధర్మన్' టైటిల్ మేకింగ్ వీడియో విడుదల



అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో రజనీకాంత్ స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి అభిమానులను ఫిదా చేస్తున్నాయి. డాక్టర్ కోట్‌లో స్టెతస్కోప్‌తో, సీరియస్ లుక్‌లో తలైవా లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యాయం కోసం ఏ స్థాయికైనా వెళ్లే డాక్టర్‌గా రజనీకాంత్ ఈ సినిమాలో కనిపిస్తారని టాక్. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న 'ధర్మన్' త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. రజనీ మార్క్ యాక్షన్, డైలాగ్స్, ఎమోషన్‌తో పాటు సామాజిక అంశాలను టచ్ చేసే కథతో ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.





## ఓటీటీ నుంచి థియేటర్లలోకి.. 'మిర్జాపూర్ ది మూవీ' టీజర్ విడుదల!


అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

## ఓటీటీలోకి వచ్చేసిన 'అవతార్ 3'.. తెలుగులోనూ స్ట్రీమింగ్!




హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్: ఫైర్ అండ్ యాష్" (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీ లోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. 'అవతార్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ 'ఫైర్ అండ్ యాష్'లో 'యాష్ పీపుల్' (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.






## రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం..

### 'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,